



నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 03, మే 2023 | 16 పేజీలు

# కార్మికుల శ్రమకు ప్రోత్సాహకం

వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ

పెంచిన వేతనాలు గ్రామపంచాయతీలే భరించాలి

నడిగూడెం, ప్రభాతవార్త
నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటాయి. మార్కెట్‌లో ఏ వస్తువులు కొనాలన్నా ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవు. సామాన్యుల జీవనం భారంగా పరిణమించింది. ఒకవైపు చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నారు. చేస్తున్న పనికి వేతనాలు ఇవ్వడం లేదు.

2 లో..







# నృసింహుని జయంతోత్సవాలు ప్రారంభం

2లో...

-తిరువేంకటపతి,పరవాసుదేవ అలంకారాలలో దర్శనమిచ్చిన శ్రీస్వామి వారు

-పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే సునీత

-అధిక సంఖ్యలో యాదాద్రీశుడిని దర్శించుకున్న భక్తజనం

-భక్తులను ఆకట్టుకున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :
యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్టలో శ్రీనృసింహా జయంతి మహోత్సవములు మంగళవారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు అర్చకస్వాములు శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనలు అనంతరం శ్రీనృంహాజయంతి మహోత్సవములలో భాగంగా ఉదయం స్వస్తివాచనం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనము నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని తిరువెంకటపతిగా అలంకరించి ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యాజ్ఞికా బృందం, అర్చకులు, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవంగా ఆలయ మాడ వీధులలో ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి,

# క్రమబద్ధీకరణకు 31 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు

-కలెక్టర్ పమేలా సత్పతి



భువనగిరి, ప్రభాతవార్త :
ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 58,59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల

2లో...

# భట్టి పాదయాత్రకు బ్రహ్మరథం

2లో...

47వ రోజుకు చేరిన యాత్ర



# పశువుల ప్రాణాలు తీస్తున్న పవర్



ప్రకృతి వైపరీత్యాలకు మూగజీవులు బలి

పశువులకు మృత్యుతీగలుగా మారిన విద్యుత్ తీగలు

పాడిగేదెల చావులతో లబోదిబోమంటున్న రైతులు

అధికారుల పర్యవేక్షణే ఈ ఘటనలకు ఒక రకంగా కారణమా..?

ప్రాడిగేదెల రైతులకు నష్టపరిహారం అందేదెన్నడు..

చింతలపాలెం, ప్రభాతవార్త
విద్యుత్ ఛార్జీల పెంపు, వసూళ్లపై దృష్టి పెడుతున్న అధికారులు నిర్వహణపై శ్రద్ధ చూపకపోవడంతో పశువులు చనిపోతున్నాయి. ప్రమాదాలు జరిగినపుడు హడావిడి చేస్తున్నారు తప్ప ఆ తర్వాత విద్యుత్ పంపిణీ వ్యవస్థ పర్యవేక్షణను మరుస్తున్నారు. వారం రోజుల క్రితం మండలపరిధిలోని కిష్టాపురం, కొత్తూరుగ్రామాల

2లో...

# అదనపు సీనియర్ సివిల్ కోర్టుకు పాత గ్రంథాలయ భవనం

-మరమ్మతులు జరిపించి వెంటనే అప్పగించాలని ఉత్తర్వులు

-భువనగిరి యాదాద్రి జిల్లా కలెక్టర్‌కు మంత్రి జగదీష్‌రెడ్డి ఆదేశాలు

భువనగిరి, ప్రభాతవార్త :
భువనగిరి యాదాద్రి జిల్లా కేంద్రంలో ఇటీవల ఖాళీ చేసిన గ్రంధాలయ భవనంలో అదనపు సీనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. తక్షణమే మరమ్మత్తులు చేపించి

2లో...

## వైభవోపేతంగా ప్రారంభమైన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి జయంతోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)

కార్యనిర్వహణాధికారి ఎన్.గీత, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారి, పర్యవేక్షకులు ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్య సామూహిక పారాయణముల అనంతరం వేదమంత్రోచ్చరణాల మధ్య శ్రీనృసింహ జయంతి మహోత్సవములలో భాగంగా సాయంత్రం అంకురారోపణ, హవనం నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని పరవాసుదేవుడిగా అలంకరింపజేసి గరుడ వాహనముపై ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**-తిరువేంకటపతి అలంకార సేవ ప్రత్యేకత**

కలౌ వేంకటనాయక : శ్రీ మహావిష్ణువు కలియుగ ముందు తిరువేంకటపతిగా అవతరించి భూలోక వైకుంఠముగా ప్రసిద్ధి పొందిన తిరుమల క్షేత్రములో స్వయంభువుగా భక్తులందరి చేత అర్చించబడుతున్న స్వామి శ్రీనివాసుడు వక్షస్థలములో లక్ష్మీ విశిష్టుడై కటిహస్తుడై, వరదహస్తములతో ఆనంద నిలయములో వేంచేసి ఆశేష భక్తజనానికి అభీష్టములు నెరవేరుస్తూ సర్వసంపదలు కలిగించుచున్నాడు. శ్రీ వేంకటేశ్వరునిగా, శ్రీనివాసునిగా, వేంకటరమణుడిగా, తిరుమలేశునిగా, గోవిందునిగా అనే నామములతో పిలువబడుతూ, ఆరాధింపబడుతూ, పిలిస్తే పలికే ప్రత్యక్షదైవమై, భక్తుల పాలిటి కొంగు బంగారమై, ఆపద మ్రొక్కులవాడై, అనాథ రక్షకుడై, ఆశ్రిత వత్సలుడై ఏడు కొండలలో కొలువు దీరిన స్వామి తిరువేంకటపతి, శ్రీస్వామి వారు నిత్యపూజలు అందుకుంటూ భక్తులకు ఇహంలో భుక్తిని, పరంలో ముక్తిని ప్రసాదిస్తున్నాడు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారు తిరువేంకట పతి అలంకార సేవలో భక్తాభీష్టములు నెరవేర్చుచూ తిరువీధులలో భక్తులకు దర్శన భాగ్యము కలిస్తూ కోరిన కోరికలు తీరుస్తారని వేదపండితుల ఉవాచ.

**-పరవాసుదేవ అలంకార సేవ ప్రత్యేకత ..**

శ్రీస్వామి వారి జయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీస్వామి వారిని పరవాసుదేవ అలంకారసేవలో తిరువీధి మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ .. పరమపదమనే శ్రీవైకుంఠాన్ని వేదములు, ఇతిహాసములు, పురాణములు, శ్రీవైష్ణవ ఆగమాలు దివ్య ప్రబంధాలు భగవంతుని గూర్చి పలు విధములుగా స్తుతించాయి, శ్రీ భూదేవీ, నీళాదేవీ ఇరు ప్రక్కల వేంచేసి ఉండగా, కిరీట, హార కేయూర, కౌస్తుభమణి మొదలగు దివ్యాభరణములను శంఖ, చక్ర, గదా, ఖడ్గ ఆయుధములను, పీతాంబరములను ధరించి, అనంత, గరుడ, విశ్వక్సేన పరివార సహితుడై భక్త కోటిని అనుగ్రహించే పరవాసుదేవ స్వరూపంలో దర్శన భాగ్యము కలిగించే తీరు ఎంతో అపూర్వమై ఉన్నదని, ముక్తి ప్రదుడైన పరమవాసుదేవ సందర్శన పరమపద ప్రాప్తికి సోపానమని అర్చకులు శ్రీవిశేషమైన ఫలితాన్ని భక్తులకు అందజేయుటకై ఈ వేడుక నిర్వహించెదరని, ఎన్నో అద్భుతమైన ఫలములు కలిగిన ఈ పరమపదనాథ (పరవాసుదేవ) తత్వం వేద ప్రసిద్ధమై ఉన్నదని అభివర్ణించారు.

**-పాతగుట్ట ఆలయం నందు**

శ్రీపాత నరసింహస్వామి వారి ఆలయంలో మంగళ, బుధ, గురువారాలు జరిగే శ్రీనృసింహ జయంతి మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం స్వస్తివాచనం, విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం, లక్ష కుంకుమార్చన నిర్వహించారు. సాయంకాలము మృత్సంగ్రహణం, అంకురారోపణం, హవనం నిర్వహించారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

శ్రీస్వామి వారి జయంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో ఉదయం శ్రీరామభక్త భజన మండలి మల్లాపురం, యాదగిరిగుట్ట వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం భావనాలయ నృత్యాలయం వారిచే, నటరాజ డ్యాన్స్ వారిచే , శ్రావ్యబండారి బృందం వారి, యాదాద్రి కూచిపూడి కళాశాల వారిచే, హరీష్ డ్యాన్స్ అకాడమీ వారిచే, సాంస్కృతిక విశ్వకళాశాల మండలి వారిచే కూచిపూడి నృత్యాలు, శ్రీస్వామి వారి సేవ ముందు శ్రీశ్రీధర కోలాటం బృందం వారిచే కోలాటం నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన భక్తులు మంగ్రముగ్ధులయ్యారు.

## కార్మికుల శ్రమకు ప్రోత్సాహకం


(మొదటి పేజీ తరువాయి..)

సమాన పనికి సమాన వేతనం అమలు జరగడం లేదు. దీంతో కుటుంబాల పోషణ భారంగా పరిణమించింది. తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామాల్లో ఉపాధి అవకాశాలు లేక జీవనోపాధి కోసం ఎంతో కొంత వేతనానికి పారిశుద్య కార్మికులు పనిచేస్తున్నారు. వారి ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి కెసిఆర్ మేడే కానుకగా పారిశుద్య కార్మికులకు రూ. 1000 వేతనం పెంచుతున్నట్లు హామీ ఇచ్చారు. వేతనాలు పెంచాలని ఆయన అధికారులను ఆదేశించడంతో స్పందించిన అధికారులు వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 1 నుండే పెంచిన వేతనం అమలులోకి వచ్చేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శానిటేషన్ కమ్ మల్టీపర్పస్ కార్మికులకు సైతం పెంచిన వేతనం వర్తిస్తుంది. గ్రామపంచాయితీల్లో పనిచేసే శానిటేషన్, మల్టీపర్పస్ వర్కర్లతో పాటు మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు, మెట్రో వాటర్ వర్కర్స్ తో పాటు మల్టీపర్పస్ వర్కర్లకు పెంచిన వేతనాలు వర్తింపజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాల్లో నిరంతరం శ్రమిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు కొంత మేరకు న్యాయం చేయాలని ప్రభుత్వం యోచించి రూ. 1000 వేతనం పెంచింది. గ్రామాల్లో పారిశుద్య పనులను వారు సమర్ధవంతంగా అమలు చేస్తున్నారు. గ్రామపంచాయితీలు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో గ్రామపంచాయితీ అవార్డులకు ఎంపిక కావడం వెనుక పారిశుద్య కార్మికుల శ్రమ, కృషి వెలకట్టలేనిది. చాలీచాలని వేతనాలతో విలువైన సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం గ్రామపంచాయితీలు వారికి నెలకు రూ. 8500 వేతనం చెల్లిస్తుంది. పెంచిన వేతనంతో రూ. 9500లకు వారి వేతనం చేరింది. అయినప్పటికీ పెంచిన వేతనం ప్రస్తుత పరిస్థితుల్లో సరిపోని పరిస్థితి. కనీసం నెలకు రూ. 20 వేలు వేతనం చెల్లిస్తే తప్ప కుటుంబాలు గడవని పరిస్థితులు ఉన్నాయి. గ్రామపంచాయితీలే ఈ వేతనాలను చెల్లిస్తున్నాయి. పెంచిన వేతనం సైతం వారే చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే కొన్ని చోట్ల నెలవారీగా వేతనాలు ఇవ్వకపోవడంతో మల్టీపర్పస్ వర్కర్స్ తీవ్ర ఆర్ధిక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1,07,000 మంది పారిశుద్య కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. నెలవారీగా వేతనాలు ఇవ్వకపోతే ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. వేతనాల పెంపుతో పాటు నెలవారీగా చెల్లిస్తే తమకు వెసులుబాటు కలుగుతుందని వారు అంటున్నారు. జనాభాకు అనుగుణంగా గ్రామపంచాయితీలలో మల్టీపర్పస్ వర్కర్లను గ్రామపంచాయితీ పాలకవర్గాలే నియమించుకుంటారు. మండల పరిషత్, జిల్లా పంచాయితీ అధికారుల అనుమతితో మల్టీపర్పస్ వర్కర్లను నియమించుకుంటున్నారు. ప్రస్తుతం జనాభాకు అనుగుణంగా మల్టీపర్పస్ వర్కర్లు లేకపోవడంతో పలు గ్రామాల్లో ఇబ్బందులు తప్పడం లేదు. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయితీలు ఉన్నాయి. జనాభాకు అనుగుణంగా మల్టీపర్పస్ వర్కర్లను నియమిస్తే మరికొంత మందికి ఉపాధి కలగడంతో పాటు గ్రామాల్లో పారిశుద్య పనులను మరింత వేగవంతం చేయవచ్చు. గ్రామాల్లో అభివృద్ది పనుల్లో వారు కూడా భాగస్వామ్యం అవుతున్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సమస్యలను పరిష్కరించడంలో వారు చేస్తున్న కృషి ఎనలేనిది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం వారి పనిని మరింత ప్రోత్సహించేందుకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారు పడుతున్న శ్రమకు ప్రోత్సాహకంగా పేర్కొనవచ్చు. ప్రభుత్వ నిర్ణయాన్ని పారిశుద్య కార్మికులు స్వాగతిస్తున్నారు. అయితే తమ ఇబ్బందులను గుర్తించి వేతనాలను పెంచి నెలవారీగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వేతనం పెంపు పట్ల హర్షం ప్రకటిస్తున్నారు.

## భట్టి పాదయాత్రకు బ్రహ్మరథం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో భట్టి విక్రమార్కకు మంగళహారతులతో, డప్పు చప్పుళ్లతో గ్రామగ్రామాలలో ప్రజలు ఘనస్వాగతం పలికారు. మాసాయిపేట వద్ద ఉన్నటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మాసాయిపేటలో కార్నర్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ .. తెలంగాణ వస్తే బాధలు తీరుతాయని బావించాం, అన్ని సమస్యలకు పరిష్కారం ప్రత్యేక రాష్ట్రమేనని కలలు కన్నాం, తెలంగాణ ప్రజల బాగు కోసం సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ మెజార్టీ లేకపోయినా దేశంలో అన్ని పార్టీల మద్దతు కూడగట్టి తెలంగాణ బిల్లును పాస్ చేయించామని, అంతే తప్ప ప్రతిదానికి రాజకీయాలు చేసే నైజం కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. ఆలేరు పట్టణంలో ఎంఏ మిడి చేసిన బాలరాజు, ఎమ్మెల్సీ ఫిజిక్స్ చదివిన సత్యనారాయణలు టీఆర్ఎస్ పరిపాలనలో ఉద్యోగం లేక బట్టలు ఐరన్ చేసుకొని బతుకుతున్నామని ఓ చెప్తే కుండ్లు చెమ్మగిల్లాయని, తెలంగాణ రాష్ట్రం వస్తే వస్త్రాలు తయారు చేసే నూలుపై రాయితీ వస్తుందని ఆశించామని అన్నారు. కానీ కేసిఆర్ ప్రభుత్వం నాలుగు శాతం పనులు వేస్తుండగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జీఎస్టీ పేరిట నూలుకున్న వస్త్రాలు తయారుచేసే అమ్మిన 18 శాతం జీఎస్టీ విధిస్తున్నదని నేత కార్మికులు ఆవేదన చెందుతున్నారని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతామని, పన్నుల భారం లేనటువంటి ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చుకుంటామని పాదయాత్రలో నాకు చేనేత కార్మికులు హామీ ఇచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కన్న కలలు ఆవిరైపోతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారని, యాదగిరిగుట్ట - రాజాపేట రోడ్డు ఆనాడు కాంగ్రెస్ పార్టీ వేసిందేనని గుర్తుచేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో బహుళార్ధ సాధక ప్రాజెక్టులు నిర్మించలేదని, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఏర్పాటు చేయలేదని, ఔటర్ రింగ్‌రోడ్డు వేయలేదని, పెద్ద పెద్ద పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించలేదని, మరి ఎందుకు రూ.5లక్షల కోట్లు అప్పులు చేసినట్టు అని ప్రశ్నించారు. నిధులన్ని ఏమైపోతున్నాయని, లక్షల కోట్లు అప్పులు చేసి ఎవరికి కేసిఆర్ పంచారని ప్రశ్నించారు. ప్రగతి భవన్, సెక్రటేరియట్ కడితే తెలంగాణ వెలిగిపోతున్నట్లా అని ప్రశ్నించారు. దేవాదుల నీళ్లను తపాసుపల్లి ప్రాజెక్టు ద్వారా ఆలేరుకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో డిజైన్ చేయగా ప్రభుత్వం మారడంతో ఆలేరుకు దక్కాల్సిన తపాసుపల్లి నీళ్లను మంత్రి హరీష్‌రావు సిద్దిపేటకు తరలించుకుపోయిందని, టీఆర్ఎస్ పాలనలో విసిగి వేసారి పోయిన ప్రజలు రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి పోరాడుతామని ప్రజలు భరోసా ఇస్తున్నారని అన్నారు. అందరి సహకారంతో కాంగ్రెస్ జెండాను ఎగరేద్దామని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, కలూరి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుడుదుల నాగేష్, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, ఎంపీపీ చీరశ్రీశైలం, నాయకులు కసుగు బాలరాజ్, ముఖ్య నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



## పశువుల ప్రాణం తీస్తున్న పవర్'

పరిధిలో కొన్ని గేదెలు మేతకోసం వెళ్లాయి. అంతకు ముందురోజు ఈదురు గాలులు రావడంతో విద్యుత్ తీగలు తెగి కిందపడ్డా యి. మేత మేసుకుంటూ వెళ్లి విద్యుధ్ఘాతానికి గురై నాలుగు గేదెలు మృతి చెందాయి. దీంతో ఆ పాడి రైతుల కు సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లింది. అదేవిధంగా ఈనెల మే 1వ తేదీన మండలపరిధిలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన శివలింగారెడ్డి, అంజిరెడ్డి ఇరువురు చెందిన రెండు గేదెలు విద్యుధ్ఘాతంతో చనిపోయా యి. ఆ రైతులకు రూ.1 లక్ష 20 వేలు నష్టం వాటిల్లింది. అకాల వర్షాలు, ఈదురు గాలులతో పంటలు పండించే రైతులు పలు విధాలుగా నష్టపోతున్నారు. దానికితోడు పశువుల మృత్యు వాత తోడవటంతో మరింత కుదేలవుతు న్నారు. గాలిదుమారాలతో పొలాల్లో విద్యుత్ తీగలు తెగిపడటంతో మేత కోసంవెళ్లిన మూగ జీవులు చనిపోతున్నా యి. వాటికి సంబంధించిన రైతులు కొంతమందికి చనిపోయిన జాడ తెలుస్తుంది. మరికొంత మందికి అవి ఎక్కడ చనిపోయాయో అనే ఆనవాళ్లు కూడా తెలియడం లేదు.దీంతో పాడి గేదెల రైతులు జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళన చెందుతున్నారు.

**-అధికారులు అప్రమత్తంగా ఉండకపోతే రైతులకు మరింత నష్టం...**

ఎండాకాలం కావడంతో మూగ జీవాలు మేతకోసం అడవికి వెళతాయి. పొలాల్లో పంటలు ఉండవు కాబట్టి వాటిని మేపేందుకు రైతులు వాటి వెంట వెళ్లరు. అసలే వేసవికాలం, అందులోను ఏప్రిల్, మే నెలల్లో అకాల వర్షాలు, ఈదురు గాలులు విపరీ తంగా వీస్తున్నాయి. దీంతో విద్యుత్ తీగలు ఎక్కడ పడితే అక్కడ తెగిపడతాయి. పొలాల్లో పంటలు వేయకపోవడంతో రైతుల పర్యవేక్షణ ఉండదు. రైతులతోపాటు సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందికూడా క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లడం లేదు. ఇప్పటి నుంచైనా సిబ్బంది నాసిరకంగా ఉన్న తీగలు, స్థంభాలకు మరమ్మతులు చేసి ఎవరైనా రైతులు పంటలు వేసి ఉంటే అటువైపు మాత్రమే కరెంట్‌ను సరఫరా చేయాలని, పంటలు లేని పొలాల ప్రాంతాలలో సరఫరా నిలిపివేసి మూగ జీవాలను కాపాడాలని రైతులు కోరుకుంటున్నారు.

**ఏటా రెండు సార్లు తనిఖీ చేయాల్సి నప్పటికీ ...**

విద్యుత్‌శాఖ సిబ్బంది ఏటా రెండుసార్లు 11 కెవి, 33 కెవి లేన్లను పకడ్బందీగా తనిఖీలు చేసి ఎక్కడైనా తీగలు చెదురుమదురుగా ఉన్నా, కిందకు వేలాడినా సరి చే యాలి. అనంతరం మార్చిలో నివేదిక ఇవ్వాలి. నిబంధనలుఇలాఉన్నప్పటికీ సిబ్బంది తనిఖీ చేయడం లేదు. కొన్ని సందర్భాలలో గ్రామస్తులు విద్యుత్ తీగల విషయ మై సంబంధిత సిబ్బందికి పదే పదే చెప్పినా పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమ ర్శలుసర్వత్రావినిపిస్తున్నాయి.ఫలితంగానే ప్రమాదాలుజరగడానికి ఒకరకంగా కారణం.

**పాడి గేదె చనిపోవడంతో జీవనోపాధి కోల్పోయాను..**

**- కొత్తపల్లి సాల్మన్, కిష్టాపురం గ్రామం.**

వేసవికాలంలో పనులు ఉండవు. గేదె పాలను ఉదయం, సాయంత్రం కేంద్రానికి పోస్తుండటంతో కుటుంబం గడుస్తుంది. సుమారు రూ.70 వేలు విలువ చేసే గేదె మరణించడంతో ఒక రకంగా జీవనోపాధి కోల్పోయాను. ఈ పరిస్థితుల్లో మళ్లీ గేదెను కొనుగోలు చేసే స్తోమత లేదు. వేసవికాలం వస్తుండటంతో ప్రతి సంవత్సరం అనేక మంది నాలాగానే రైతుల పశువులు విద్యుధ్ఘాతంతో చనిపోతున్నాయి. ప్రభుత్వ ం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

**ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగినా వేలాడినా వెంటనే సమాచారం ఇవ్వగలరు**

**-వెంకటేశ్వరరెడ్డి, ఉమ్మడి మండలాల విద్యుత్ ఏఈ, చింతలపాలెం**

వర్షాలకు, గాలిదుమారాలకు విద్యుత్ తీగలు కింద తెగిపడుతున్నాయి. రైతులకు పొలాల్లో ఇప్పుడు విద్యుత్ అవసరం ఉండకపోవడంతో వాటిపై దృష్టి సారించడం లేదు. మేత కోసం వెళ్లిన పశువులు, గేదెలు మృతి చెందటం చాలా బాధాకరం. రైతులు ఎవరైనా తమ పొలాలలో విద్యుత్ తీగలు తెగినా, వేలాడినా వెంటనే సమాచారం ఇవ్వగలరని కోరుతున్నాం. పొలాలకు వెళ్లే విద్యుత్‌ను అవసరం లేనిచోట త్వరలోనే సరఫరాను నిలిపివేస్తాం.

## క్రమబద్దీకరణకు 31 వరకు దరఖాస్తులు

క్రమబద్ధీకరణకు దరఖాస్తులు సమర్పించుట కొరకు ప్రభుత్వం మే 31వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు కావున మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58,59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు గతంలో 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి ఈ నెల 17వ తారీఖున ఉత్తర్వుల సంఖ్య 29ను జారీ చేసి, నూతనంగా దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తేదీ 02.06.2020 సంవత్సరం నాటికి ప్రభుత్వ స్థలాలలో నివాస గృహములు, నివాసేతర కట్టడాలు నిర్మించుకున్న వారు క్రమబద్దీకరణకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, అందుకు సంబంధిత డాక్యుమెంటరీ ఆధారాలతో సంబంధిత మీ సేవా కేంద్రాల ద్వారా మే 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అదనపు సీనియర్ సివిల్ కోర్టుకు పాత గ్రంధాలయ భవనం

అప్పగించాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. తక్షణమే స్పం దించిన మంత్రి అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటైన జిల్లా కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించిన తీరులో భువనగిరి యాదాద్రి జిల్లా కేంద్రంలో నిర్మించాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా న్యాయశాఖ కార్యదర్శి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి పరిశీలించాలని సూచించారు. మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసిన వారిలో కుక్కడపు సోమ య్య, చింతల రాజశేఖర్‌రెడ్డి, కాటేపల్లి మల్లేశం, చేగురి ఐలయ్య, ఆకుల మల్లేష్, బొల్లెపల్లి కుమార్, కడమంచి రాంబాబు, పల్లెర్ల నరహరి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

**కొండమల్లేపల్లి, మే 2 ప్రభాతవార్త**

ఎవరైనా సరే రోడ్డు ఇరువైపులా ఆక్రమించి వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వీరబాబు, గ్రామ పంచాయితీ కార్యదర్శి వీర బాబులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల వెంట రోడ్డుపై వ్యాపారం నిర్వహిస్తున్న పాన్‌షాప్ డబ్బాలు, పండ్ల దుకాణాలు, మిర్చి బండ్లు తొలగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేసిన చిరు దుకాణాల వల్ల తరచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడేది. దీంతో నాలుగురోడ్ల కూడలి కావడంతో పగలు, రాత్రి తేడా లేకుండా వాహనాల రద్దీ తీవ్రంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన చిరు దుకాణాలను తొలగించాలని ఆదేశించడంతో తొలగిస్తున్నామని అన్నారు. తరచూ పట్టణంలో రహదారుల గుండా ట్రాపిక్‌కు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు



తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అన్నారు ఇక నుంచి రోడ్డుకు ఇరువైపుల పుట్‌పాత్ వ్యాపారులు, ప్రధాన రోడ్డుకు దూరంగా పెట్టుకుని వ్యాపారం నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్, మజీద్, పంచాయితీ సిబ్బంది సతీష్, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

**చౌటుప్పల్, మే 2 ప్రభాతవార్త**



కెతెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర స్థానంలో నిలిపేందుకు సిఎం కేసిఆర్ ప్రత్యేక చొరవతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీల్లో పారిశుద్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు రూ.వెయ్యి వేతనం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు మంగళవారం ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం హాట్రిక్ విజయంతో పాటు దేశంలో సైతం ప్రబుత్వాన్ని ఏర్పాటు చేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్య కార్మికులు తదితరులున్నారు.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**కొండమల్లేపల్లి, మే 2 ప్రభాతవార్త**

రైతులు ఆరుగాలం పండించిన పంటలు అకాల వర్షాలకు దెబ్బతింటున్న వాటితోపాటు, పండించిన పంట కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయక పోవడంతో రైతులు ఇబ్బంది, ఆందోళన పడుతున్నారని వెంటనే ప్రభుత్వం త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ గిరిజన ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ కిషన్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు భరోసా కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున రైతులు చాలా నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో వరి తేమ శాతం కరెక్ట్ ఉన్న గన్నీ బస్తాలు, లారీలు, హమాలీలు కొరత ఉండటంతో కొనుగోలు దాదాపు వారం పదిరోజుల నుండి కాంటాలు నత్తనడకన సాగుతున్నాయని, అకాల వర్షాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని దాచుకోవడానికి



ఎంతో కష్టపడాల్సి వస్తుందని వెంటనే ధాన్యం కాంటాలు వేసి రైతుల ఖాతాల్లో డబ్బులు సకాలంలో జమ అయ్యేవిధంగా అధికారులు చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో నేనావత్ లక్కునాయక్, రమేష్ నాయక్, నాగరాజు, కుమార్, శ్రీనివాస్; నాగరాజు, వెంకన్న, పాపానాయక్, మురళి, పద్మ, రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పింగళన్న సేవాదళ్ ఆద్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

**బీబీనగర్, మే 2 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దేవరాయ బలరాం తన వృత్తిలో భాగంగా చింతచెట్టు ఎక్కి కాయ దులుపుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయిన సంఘటనలో రెండు కాళ్ల మోకాళ్ల చిప్పలు విరిగిపోయాయి. దీంతో మంచానికే పరిమితమైన నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలన్న లక్ష్యంతో తమవంతు సహాయంగా ఆస్పత్రి ఖర్చులు, కుటుంబ పోషన నిమిత్తం పింగలన్న సేవా దల్ అధ్యక్షులు ఎండి.మోయిన్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన వారు పింగళన్న సేవాదల్ ఆద్వర్యంలో సమకూర్చిన నిత్యవసర సరుకులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలను దేవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ అమరేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సురక ఒటి సుధాకర్‌రెడ్డి, మంత్రి బాలరాజు, అందె యాదగిరి, బొద్దు వెంటకేశం, కాసుల రఘునందన్‌గౌడ్, తుమ్మల నరసింహారెడ్డి, తంగెళ్లపల్లి రవి, ఎలుగల నరేందర్, ఒవల్దాస్ మహేష్, వేముల శ్రీకాంత్, బింగి చంద్రశేఖర్, కాసుల అజయ్, పవన్ తదితరులున్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపిన ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, మే 2 ప్రభాతవార్త**

కొండమల్లేపల్లి ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె మంగళవారం ఐదవ రోజుకు చేరింది. వారికి మద్దతుగా ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డిలు అక్కడకు చేరుకొని సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని, నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్‌ను సర్వీస్ కాలంగా పరిగణించాలని, ఓపిఎస్‌లను జెపిఎస్‌గా కన్వర్ట్ చేయాలని, విధి నిర్వ



హణలో ప్రాణాలు కోల్పోయిన పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలను ఆదుకంగా ఆదుకుని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు జగన్నాయక్, సుమలతభాస్కర్, చిన్న అడిశర్లపల్లి ఉప సర్పంచ్ ముడావత్ మంగ్యానాయక్, కందుల వెంకటరెడ్డి, రమేష్, శంకర్ నాయక్, సుఖ్య, ఎండి ఖదీర్, సేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదో రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మె

**సంస్థాన్‌నారాయణపురం, మే 2 ప్రభాతవార్త**



నారాయణపురం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు శాంతి యుతంగా చేపట్టిన నిరవధిక దీక్షలు మంగళవారం నాటికి ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కార్యదర్శుల దీక్షలకు సర్పంచులు కాట్రోతు శ్రీను, వాంకుడోతు సోమలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షులు అమరేందర్, మమత, సుభాష్, పాండు, నరేష్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగారాం, శ్రీశైలం, సతీష్, చంద్రశేఖర్‌రెడ్డి, సువర్ణ, సంతోష, పర్వీన్, దశరథ, శ్రీనివాస్, రఫి, ఊషయ్య, మోహబూబ్ తదితరులున్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

**పెన్‌పహాడ్, మే 2, ప్రభాతవార్త:**



తమను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిరవదిక సమ్మెలో భాగంగా మంగళవారం వర్షంలో తడుస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్య క్రమంలో మండల పంచాయితీ జూనియర్ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు దారవత్ రమేస్‌నాయక్, కార్యదర్శులు దివ్యభారతి, విజయ్, సంజయ్, రమేష్, శ్రవణ్, అఖిల్, చంద్రశేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి

**బీబీనగర్, మే 2 ప్రభాతవార్త**



కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తునట్లు కార్మిక సంఘం అధ్యక్షులు పంజాల రమేష్‌గౌడ్ అన్నారు. మే డే ఉత్సవాల్లో భాగంగా కొండమడుగు గ్రామంలోని విజయలక్ష్మి స్పిన్నింగ్ మిల్లు ఎదుట కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కడెం రాజేష్‌బాబు, పంజాల రమేష్‌గౌడ్, పెంటయ్య, రామకృష్ణారెడ్డి, శ్రీను, ధనమ్మ, రాధ, భాగ్యమ్మ తదితరులున్నారు.

# మృతుల కుటుంబాలకు పిల్లిరామరాజు ఆర్థిక సహాయం

**ప్రభాతవార్త-నల్లగొండ**



నల్లగొండ నియోజకవర్గంలో వివిధ కారణాల రీత్యా చనిపోయిన కుటుంబాలకి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ పిల్లి రామరాజు భరోసా ఇస్తూ, ఆర్థిక సహాయం ఇస్తూ అండగా ఉంటున్నారు. మంగళవారం నల్లగొండ మున్సిపాలిటీ 8వ వార్డు లూయిస్ నగర్‌కి చెందిన బత్తుల వెంకటమ్మ కుటుంబానికి రూ.10వేలు, 20వ వార్డు పెద్దబండకు చెందిన కొడుదల కళ్యాణి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో బొద్దున స్వామి, తూటుపల్లి శ్రీను, బొడ్డుపల్లి రవి, అల్లి సుభాష్ యాదవ్, 20వ వార్డు అధ్యక్షులు జక్కుల సత్తయ్య, గడగోజు శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

చింత ఉపేంద్ర వైఫ్ ఆఫ్ శ్రీను ఊరు పిన్నయపాలెం నేను సూర్యాపేట కొత్తబస్టాండ్ నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకి బైక్‌పై వెళ్తుండగా డాక్యుమెంట్ నెంబర్ 547/2003 పోయినది. కావున దొరికిన వారు ఈ నెంబర్ 9849897859కు

## పోటీ పరీక్షల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*



పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నుండి వచ్చిన గ్రూప్–1, 2, 3, 4 మరియు గురుకుల టీచర్స్‌కు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ ఉద్యోగాల నోటిఫికేషన్లు పోటీ పరీక్షలకు తర్ఫీదు తీసుకుని విద్యార్థులకు ఈ పుస్తకాలను వినియోగించుకోని మంచి ఉద్యోగాలు సాధించాలని కొనియాడారు. గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్స్ అందించేందుకు కృషి చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఎంవి. రంగారావు, గ్రంథాలయ సేవకులు పులిపంపుల సోమయ్యగౌడ్, గ్రంథాలయ డైరెక్టర్లు వహీద్, అఖిల్, శ్యాంసుందర్, ఎల్లయ్య, వెంకటేష్, గోపగాని వెంకన్న, గౌస్ పాష తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత సమాజమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యం

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*



అంధత్వ రహిత సమాజమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మంచ తండా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఈ మేరకు అంధత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. పెద్ద ఆసుపత్రులకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్సలు చేయించుకోని మందులు అద్దాలు పొంది కంటి సమ్యలను దూరం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, స్థానిక సర్పంచ్ శారద మాన్సింగ్, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు షెడ్లను పరిశీలించిన అధికారులు

## వార్త ఎఫెక్ట్

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలం లోని తొండ గ్రామంలో దళిత బంధు అవినీతి అక్రమాలపై కథనాన్ని ప్రచురించిన వార్తకు స్పందించిన అధికారులు మంగళవారం మండల పిఆర్ ఏఈ రవికుమార్ ఆధ్వర్యంలో దళిత బంధు షెడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన షెడ్ల అవకతవకలనపై పరిశీలించి బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా అనూకూలంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట కాంట్రాక్టర్ నాగయ్య తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలంటూ అంబేద్కర్‌కు వినతిపత్రం

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు మెయిన్ రోడ్డుపై మానవహారం నిర్వహించారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న తమన ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. గత ఐదు రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం గాని అధికారులు గాని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన కోరికలను అంగీకరించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షులు వెంకటలక్ష్మి, కోశాధికారి కృష్ణ. శేఖర్, శ్రీధర్, నవీన్, జ్యోతి, సురేష్, రమేష్, లింగా, దత్తు, భీమారెడ్డి, శ్రీకాంత్, శ్వేత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు సొమ్ము దళితులకే అందాలి

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక కాబడిన దళిత బంధు సొమ్ము దళితులకే అందాలని దళిత బంధు అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. తొండ గ్రామంలో జరిగిన దళిత బందు అవినీతి ఒక తొండ గ్రామంలోనే కాదు తిరుమలగిరి మండలంలోని అన్ని గ్రామాలలో జరిగిందని ఈ పథకంపై ప్రభుత్వం పూర్తి విచారణ జరిపించి దళితులకు రావాల్సిన దళిత సొమునంమ దళితులకే ఇప్పించాలన్నారు. దళిత బంధులో ఇంత అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ అధికార పార్టీ నాయకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిఎం కెసిఆర్ దళిత బంధు అవినీతిపై చిట్టా ఉందని చెప్పి చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన అన్నారు. దళిత బంధు లబ్దిదారులకు రావాల్సిన దళిత బంధు సొమ్ము మొత్తం చెల్లించి కమిషన్ తిరిగి లబ్దిదారులకు అందేవిధంగా చర్యలు తీసు కోవాలని లేని యెడల వైఎస్సార్ టిపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పరమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్‌లో మరణించిన రాములు కుటుంబ సభ్యులకు పరామర్శ

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*



ఇటీవల మొండ్రాయి సమీపాన యాక్సిడెంట్‌లో మృతి చెందిన తాటిపాముల రాములు మృతదేహానికి వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేసి వారి కుటుంబానికి వైఎస్సార్ టిపి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవిటి వెంకన్న, ఎర్ర మొగులయ్య, యాదగిరి, పరమేష్, రాము, దయానంద్, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ పరిధిలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదరపు కలెక్టర్ కేశవ్ పటేల్ మంగళవారం పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూసుకోవాలన్నారు. కాంటాల సమయంలో రైతుల నండి ఎక్కువ తూకం వేసినట్లయితే ఆ నిర్వాహకులపై చర్యలు తీసుకోని ఆ యొక్క కేంద్రాన్ని రద్దు చేస్తామని తెలిపారు. రైతులు పరిశుభ్రమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయన వెంట జిల్లా ఫిషరిస్ ఆఫీసర్ ఉపేందర్ సింగ్, డిబిసి డబ్ల్యూ అధికారి అనసూయ, తహసీల్దార్ రమణరెడ్డి, ఏపిఎం సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫోటో: ఎస్ఆర్‌పిటి 1

## కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

### సర్పంచ్ పోనుగోటి నరసింహారావు

*మోతె, మే 2, ప్రభాతవార్త:*



కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోనుగోటి నరసింహారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కూడలి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో బాదపడే వారి బాదలు తీర్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుక్యా మల్సూర్, డాక్టర్స్ చైతన్య, సతీష్, హెల్త్ అసిస్టెంట్ సైదులు, శోభ భవాని, సునీత ఎల్లమ్మ, తిరుపతమ్మ, వార్డు మెంబర్స్ మౌనిక రవి, స్వప్న, లక్ష్మి, రవి, గ్రామ పెద్దలు, సంగం లింగయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ జీవోను విడుదల చేయాలి

*మోతె, మే 2, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవదిక సమ్మె 5వ రోజుకి చేరుకుంది. ఈ సమ్మెకు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు రాదాకృష్ణ మద్దతు తెలిపి మాట్లాడుతూ జెపీఎస్‌లను వెంటనే రెగ్యులర్ చేయాలి 4 సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని ఓపీఎస్‌లని జేపీఎస్‌లుగా రెగ్యులర్ చేయాలని, గత నాలుగు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నవంటి పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రబుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు చేస్తున్న సమ్మెకు సీఐటీయు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సోందు, శ్రవణ్‌కుమార్, సురేస్, తిరుపతి, సంపత్, దేవేందర్, పూర్ణచందర్, సతీష్, నాగరాజు, నగేస్, మురళి, మౌనిక, కవిత, సింధు, సౌమ్య, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం


కోదాడ రూరల్, మే 2 ప్రభాతవార్త



కార్మికుల పక్షాన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రుణపడి ఉంటామని బిఆర్ఎస్‌కెవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పారిశుద్య కార్మికులకు మేడే కానుకగా ముఖ్యమంత్రి కెసిఆర్ వేతనం రూ. 1000 పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో కెసిఆర్ చిత్రపటానికి కార్మికులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ధర్నాలు, ఆందోళనలో చేస్తే తప్ప జీతాలు పెంచేవారు కాదని నేడు ముఖ్యమంత్రి కెసిఆర్ అడగకుండానే కార్మికులకు జీతాలు పెంచడంతో పాటు వారి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కుదుముల గోపి, కర్ల ప్రసాద్, వెంకటేశ్వర్లు, వీరేశం, దాసు, దొంగరి శ్రీను, నాగరాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బంగారు నంది అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

ఆత్మకూర్‌ఎస్, మే 2, ప్రభాతవార్త:



ప్రాచీనం కలలను ప్రభుత్వం ప్రోత్సహించి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ బంగారు నంది అవార్డు గ్రహీత యాదగిరి కోరారు. ఆదర్శ కళా నిలయం హైదరాబాద్ వారిచే 2023 జాతీయ బంగారు నంది అవార్డు గెలుచుకున్న బాపల్లి యాదగిరి నెమ్మికల్ కళాకారులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గ్రామీణ కలలను ప్రదర్శించడం ద్వారా భారతీయ సాంప్రదాయాలు సాంస్కృతి వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కలలను ప్రోత్సహించి కళాకారులకు సరైన గుర్తింపు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి దంపతులను పూలమాలల శాలువాలతో పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎడవెల్లి ముత్తయ్య, ఎలే నారాయణ, బెల్లంకొండ యాదగిరి, వేల్పుల వెంకన్న, పందిరి కృష్ణారెడ్డి, బొల్లెపాక సైదులు, అద్దంకి ఆశీర్వాదం, పెరం బాలస్వామి, ముత్తయ్య, జలగం సైదులు, పేర్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజు చేరుకున్న పంచాయితీ కార్యదర్శుల నిరసన

డిండి, మే 2, ప్రభాతవార్త:



జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు, హరి, నాగేంద్రమ్మ, శిరీష, నవ్య, గీత, శ్రీను, వాసు, గిరి, యాదగిరి, శ్రీను, రాము, అంజి, రహీం, సూర్య, రమేష్, శంకరయ్య, నవీన్, కృష్ణ , విప్లవ రెడ్డి, శ్రీను, వాసు తదితర పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి: రాములు

ఆలేరు, మే 2, ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసి ముద్దయిన మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రంలో మంతపురి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు రైతులను అంతులేని గోసకు గురి చేస్తున్నాయని, ఆరుకాలం కష్టపడి పండించిన పంటలు కళ్ల ఎదుటే కొట్టుకపోతుంటే రైతు గుండె ఆగినంత పని అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 5 వేల గోనె సంచులు ఏర్పాటు చేయగా 110 మంది రైతులు ధాన్యం తీసుకురాగా, 10 మంది రైతులకు చెందిన 1468 బస్తాల ధాన్యం తూకం వేశారని, వెంటనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్దిరాజు, బిట్కూరి మహేందర్, ఖమ్మంపల్లి శ్రీరాములు, పెరపు సిద్దులు, రైతులు వట్టిపల్లి శ్రీనివాస్, కుల్ల సాయిలు, పెరపు సత్తయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి

పెన్‌పహాడ్, మే 2, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసి మహిళలకు 57 రకాల వైద్య పరీక్షలు అందించేటట్లు సిబ్బంది చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు 18 నుండి 22 వారాలు మధ్య ఉన్న గర్భిణీ స్త్రీలకు పిండంలో అవయవాలు గుర్తించే స్కనింగ్ పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాదినిరోదిక టీకాల అధికారి వెంకటరమణ, జిల్లా ప్రోగ్రం అధికారి సామిత్, ఆరోగ్య మహిళా ప్రోగ్రాం అదికారి నజియా మండల వైద్య అధికారి స్రవంతి, బవాని ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

### - విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా ముందుండాలి

మఠంపల్లి మే 2 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా ముందుండాలని, క్రీడలు మానసిక ఉలా ్లసానికి ఎంతో దోహదపడతాయని గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, మఠంపల్లి ఎసిఐ ఇరుగు రవి అన్నారు. మంగళవారం మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు మన్నెం సీతారాంరెడ్డివారి మిత్రబృందంచే వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థినీ విద్యార్థులు క్రీడల పట్ల అవగాహన పెంచుకొని వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణలో క్రీడల్లో రాణించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్‌లు కొత్తపల్లి కృపానందం, సుధాకర్‌రెడ్డి, మన్నెం శేషిరెడ్డి, పిండిపోలు రామచ ంద్రయ్య, రామారావు, నాగరాజు, సురేష్, వెంకన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ ఇద్రిస్ అలీ

ఆలేరు, మే 2, ప్రభాతవార్త:



ఆలేరు పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని 100 డయల్ కాల్ చేయాలని ఆలేరు ఎస్ ఇద్రిస్ అలీ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మున్సిపల్ పరిదిలో, మండల కేంద్రంలో ఉన్న ప్రతి గ్రామాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీలతో సమానం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటశ్రీను, ఏఎస్ఐ మోహన్, రవి కుమార్, కానిస్టేబుల్ నవీన్, జైపాల్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గోడు పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం: బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్, మే 2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వారి ధాన్యాన్ని కొనుగోలు వారి గోడును వినిపించు కోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి, పెన్‌పహాడ్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ బృందంతో కలిసి పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష రెడ్డి, అధికారులు మిల్లర్ల వద్ద ముడుపుల తీసుకొని వారిని బాగు చేయడం కోసం పేరుకు మాత్రమే గత 20 రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోల్లు జరుగకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, జిల్లా నాయకులు కట్కూరి కార్తికెరెడ్డి, రంగినేని విజయ్‌కుమార్, చమకురి వెంకటేష్, కృష్ణ కుమార్, మదు, సుందర్, నాగార్జున, హరికృష్ణ, మల్సూర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు, మన బడి

హుజూర్‌నగర్‌రూరల్ మే 2 ప్రభాతవార్త



ప్రభుత్వపాఠశాలలను బలోపేతం చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం మన ఊరు, మన బడి కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో మంగళవారం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు, మనబడి అభివృద్ధి కార ్యక్రమాలను ప్రారంభించారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అదనపు తరగతి గదుల నిర్మాణం, అవసరమైన ఫర్ ్నచర్ కొనుగోలు, మరు గుదొడ్లతోపాటు మెరుగైన విద్యుత్, నీటి సరఫరా కనెక్షన్లు, కిచెన్‌షెడ్, డైనింగ్‌హాల్, డిజిటల్ తరగతి గదులు, ప రికరాలు, కాంపౌండ్‌వాల్స్ నిర్మాణాలు పూర్తి చేసుకొని కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ని ర్మించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్‌అంజిరెడ్డి, ఎంపిటిసి వల్లభనేని విజయలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ వీరబాబు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాముల వెంకటరెడ్డి, గాయం ధనలక్ష్మి, ఇందిరాల జో ్యతి, ఉపసర్పంచ్ రమ, నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



**కోదాడ రూరల్, మే 2 ప్రభాతవార్త**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయనున్నట్లు బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సీనియర్ జర్నలిస్టు బంకా వెంకటరత్నం అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకున్న కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ముత్తవరపు పాండురంగారావుతో కలిసి వారి నివాసానికి వెళ్లి వెంకటరత్నంను పరామర్శించి ఆర్ధిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తాము జర్నలిస్టులకు అండగా ఉంటామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి తప్పకుండా చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు వృత్తిరీత్యా అనేక ఒత్తిళ్లకు లోనవుతూ సమాజ శ్రేయస్సు కోసం నిత్యం శ్రమిస్తుంటారని వారు గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అందరు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసిలు కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు గుండపునేని పద్మ నాగేశ్వరరావు, పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల రాజు, ఈర్ల నరసింహారెడ్డి, కురుగుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, కాకుమాను కోటిరెడ్డి, మాలోతు కృష్ణ, హసన్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**అనంతగిరి, మే 2 ప్రభాతవార్త**



మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కంటి సమస్యలతో ఎంతో మంది భాదపడుతున్న ందున వారందరినీ శిబిరానికి రప్పించి పరీక్షలు చేయించాలన్నారు. అవసరమైతే కళ్లద్దాలు ఇప్పించి ఉచితంగా ఆపరేషన్లకు ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, జడ్పీటీసి కొణం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అక్బర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం

**అనంతగిరి, మే 2 ప్రభాతవార్త**



నాలుగేళ్ల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి చేసుకున్న పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత ఐదు రోజులుగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిరసన చేస్తు న్న సంగతి తెలిసిందే. మంగళవారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, ఖానాపురం గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మాల వెంకటప్పయ్య, చనుపల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి గురవయ్యలు కూడా పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు దొంగరి వెంకటేష్, స్వాతిశ్రీ, అజ్మత్‌అలీ, రజిత, శ్రీనివాస్, వీరప్రభాకర్, శ్రీకాంత్, సతీష్, గోపి, త్రివేణి, గురులక్ష్మి, సునీత, అక్షయ్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ టౌన్, మే 2 ప్రభాతవార్త**



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు సంపత్‌కుమార్, చైతన్యకృష్ణ, సునీత, నోముల మణికుమార్, ఉషశ్రీ, వంగవీటి గోపికృష్ణ, లక్ష్మీరాధిక, ఉపేంద్రచారి, సుప్రియ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఓరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపిలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**పాలకవీడు, మే 2 ప్రభాతవార్త**



మండల పరిధిలోని శూన్యపహాడ్ ఐకెపి కేంద్రంలో నిల్వ ఉన్న 50 టన్నుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని గ్రామ రైతులు మంగళవారం శూన్యపహాడ్ - దామరచర్ల రోడ్డుపై సుమారు రెండు గంటలు ధర్నా నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీదేవి, ఎస్ఐ సైదులు ఐకెపి కేంద్రం వద్ద రైతులతో సంప్రదింపులు జరిపారు. అకాల వర్షంతో ఇప్పటికే ఇబ్బందులు పడుతుంటే ధాన్యం నాసిరకంగా ఉందంటూ మిల్లర్లు, అధికారులు కొర్రీలు పెడుతున్నారని రైతులు తమ ఆవేదనను అధికారులకు తెలియజేశారు. సివిల్ సప్లయ్ డిటి రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. తాలు లేకుండా చేయాలన్నారు. తాలు శాతం అధికంగా ఉంటే క్వింటాకు రెండు కెజిల తరుగు తీస్తున్నారని రైతులకు తెలియజేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున మిల్లర్లతో మాట్లాడి 40 కెజిల బస్తాకు 150 గ్రాముల ఎక్కువ బరువుతో తూకం వేసి మిల్లులకు పంపుతామన్నారు. దీంతో రైతులు అంగీకరించి ధర్నాను విరమించారు. నాలుగు రోజుల్లో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తామని అధికారులు తెలిపారు.

## వైభవోపేతంగా శ్రీ కోదండరామస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**నడిగూడెం, మే 2 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరిగాయి. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. పుణ్యాహవచనం, అభిషేకాలు, అలంకరణ, విశేష హోమాలు, రామాయణ మంత్రహావనం, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం కార్యక్రమాలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో పురోహితులు ఎంతో నిష్టతో కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నుల విందుగా తిలకించారు. భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు అన్నదానం పాల్గొన్నారు, పలువురు దంపతులు వార్షికోత్సవం సందర్భంగా పీటలపై కూర్చున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

## ఈ నెల 4న నృసింహ స్వామి జయంతి వేడుకలు

**మునగాల, మే 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రేపాల స్వయంభూ శ్రీలక్ష్మీనర్సింహస్వామి జయంతి వేడుకలను ఈ నెల 4న ఆలయంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి రంగా, దేవాలయ కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష అర్చన, గోక్షీర పంచామృతాభిషేకం, సుదర్శన నారసింహ హోమం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధమ వార్షికోత్సవం

**నడిగూడెం, మే 2 ప్రభాతవార్త**

మండలంలోని రత్నవరం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రధమ వార్షికోత్సవం ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. 3వ తేదీన గణపతి పూజ, దీక్షాధారణ, యోగశాల ప్రవేశం, గోపూజ, అగ్నిప్రతిష్ట, హోమాలు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 4న మహా మంగళహారతి, రుద్రహోమాలు, మంత్రపుష్పం, శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 5వ తేదీన మంటపారాధనలు, హోమాలు, అభయాంజనేయస్వామికి మూలమంత్ర హావనం, మహా పూర్ణాహుతి, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ప్రధమ వార్షికోత్సవం కావడంతో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

## తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి

**మునగాల, మే 2 ప్రభాతవార్త**



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు మే 7వ తేదీన హైద్రాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్ నందు బిఎస్పీ ఆధ ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బిఎస్పీ మండల అధ్యక్షుడు పి జాను, కత్తి నాగబాబులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా మాట్లాడుతూ భరోసా సభకు బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అభిమానులు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ భరోసా సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోట మన్మధుడు, జె. జాను, ఎల్. మహేష్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 7న నల్లగొండ యువతరం యాప్ ప్రారంభం

*నల్లగొండ టౌన్, మే 2 ప్రభాతవార్త*



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత సౌకర్యార్థం నల్లగొండ యువతరం యాప్‌ను ప్రారంభిస్తున్నట్లు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 7న టీఎన్‌జీవోస్ భవనంలో నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిరుద్యోగులు పెద్ద ఎత్తుమతన హాజరు కావాలని కోరారు. మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు గత 60 రోజులుగా ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్-1 వంటి పోటీ పరీక్షలకు ఉచిత భోజన వసతితో పాటు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇప్పటికు పరీక్షకు హాజరైన ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఇదే క్రమంలో గ్రామీణ ప్రాంతాలకు కూడా శిక్షణ కార్యక్రమాలను విస్తరించాలన్న సూచనలు, సలహాలు రావడంతో చక్రవర్తి ఈ లెర్నింగ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ యాప్ ద్వారా నిరుద్యోగ అభ్యర్థులు లింక్‌కు ఓపెన్ చేసినట్లయితే తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. సంవత్సరం పాటు యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగాలకు అవసరమైన శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా వచ్చే రెండు నెలల వరకు గ్రూప్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఆర్థమేటిక్, రీజనింగ్ శిక్షణ కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మునాను వెంకన్న, దుబ్బ అశోక్ సుందర్, శ్రీనివాస్‌గౌడ్, హన్ను తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల వినూత్న నిరసన

*చిట్యాల, మే 2 ప్రభాతవార్త*




తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ చిట్యాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి ఐదవ రోజుకు చేరింది. జేపీఎస్‌లు కళ్లకు గంతలు కట్టుకుని, ప్లకార్డలను ప్రదర్శిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు సామిడి మోహన్‌రెడ్డి, జనగాం రవీందర్‌గౌడ్, కంచర్ల సునీత వెంకట్‌రెడ్డి, బుర్రి రవీందర్‌రెడ్డి, దేశబోయిన మల్లమ్మ పాపయ్య, అద్దెల నర్సిరెడ్డి, ఎంపిటిసి దేశబోయిన స్వరూప నర్సింహ, ఉపసర్పంచ్ మెట్టు పరమేష్‌లతో పాటు పలు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు మంగళవారం జేపీఎస్‌ల సమ్మెకు సంఘీభావం తెలిపారు. మద్దతుగా వారికి సర్పంచ్‌లు రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జేపీఎస్‌లను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జేపీఎస్‌లు పాల్గొన్నారు.

## కూరగాయల షాపులు తొలగించాలంటూ ఎంపిడిఓకు వినతి

*కొండమల్లేపల్లి, మే 2 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని బస్టాండ్ పక్కనగల పాలకేంద్రం షాపింగ్ కాంప్లెక్స్-2 ముందు అక్రమంగా రోడ్డుపైనే పెట్టుకుని వ్యాపారం నిర్వహిస్తున్న కూరగాయల షాపులను తొలగించాలంటూ కాంప్లెక్స్ యజమానులు మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బాలరాజిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి వీరబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా షాపుల యజమానులు మాట్లాడుతూ పాలకేంద్రం కాంప్లెక్స్ 2 ముందు మాషాపులు అడ్డంగా కూరగాయల షాపులుపెట్టి షాపులపై పట్టాలు కట్టడంతో మా షాపులకు పూర్తిగా అడ్డం కావడంతో మా షాపులకు కస్టమర్ల రాక షాపుల కిరాయిలు కూడా కట్టేపరిస్థితి లేక దీంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాము. షాపుల ముందు కూరగాయల దుకాణాలు పెట్టవద్దని చెబుతుంటే మమ్ముల్ని బెదిరిస్తున్నారు. మాషాపుల ముందు పెట్టిన కూరగాయల దుకాణాలు తొలగించాలని వినతిపత్రం అందజేసి వేడుకున్నారు. వినతిపత్రం అందజేసిన వారు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిరంబాబు, గ్యార యాదగిరి, రమేష్, మహేష్, మురళీ, జనార్ధన్‌రావు, ద్రోణాచారి, రవి, రాజు తదితరులున్నారు.

## ఊర చెరువకు గండి పెట్టిన రియల్ వ్యాపారులు

*బీబీనగర్, మే 2 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పైభాగంలో ఉన్న ఊర చెరువును కొంత మంది రియల్ వ్యాపారులు రాత్రికి రాత్రి జెసిబిల సహాయంతో కట్టకు గండి పెట్టారు. దీంతో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులోకి వచ్చిన నీరు బయటికి వెళ్లిపోయింది. దీంతో చెరువు కింది భాగంలో ఉన్న పంట పొలాలు పూర్తిగా వరదల్లో మునిగిపోయింది. వెంటనే అధికారులు స్పందించి కట్టను సరి చేసి పంట పొలాల్లోకి నీరు రాకుండా చూడాలని బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమాలను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కొలను లక్ష్మారెడిడ, సత్తిరెడ్డి, రాగీరు అజయ్, లింగారెడ్డి, నిఖిల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, యాదగిరి తదితరులూన్నరు.

## టియుడబ్ల్యుజెహెచ్ 143 ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సైదిరెడ్డికి సన్మానం

*హుజూర్‌నగర్ మే 2 ప్రభాతవార్త*

టియుడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన సందర్భంగా జర్నలిస్ట్‌లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని గజమాల, శాలువాతో ఘనంగా సనాన్మించారు. అనంతరం ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ గతంలోఉన్నప్రభుత్వాలు, నాయకులు జర్నలిస్టులను వారి అవసరాలకు మాత్రమే వాడుకున్నారని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు జరనలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు ఇండ్ల స్థలాలు ఇచ్చామన్నారు. జర్నలిస్ట్‌ల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందనాన్నరు. ఈ కార్య క్రమంలో టియుడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులుత్రిపురం రమేష్‌రెడ్డి, కామల్ల క్రాంతి, ధూళిపాల శ్రీనివాస్, త్రిపురం నరసింహారెడ్డి, నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్య క్షులు దుగ్గి ఉషశ్రీ, తండు వెంకన్నగౌడ్, వట్టికూటి మహేష్, పండ్ల నాగరాజు, కడియాల కిరణ్, బైరిబాలు, నాగేశ్వరరావు, లక్ష్మణ్, అశోక్, తండు నరేష్‌కుమార్, శివ, గోపిరెడ్డి, రవి, శివభిక్షం, నరేందర్, సైదా, నాగరాజు,నరేష్‌రెడ్డి, జానీ, రవీందర్, మధు, రవీందర్‌నాయక్, నాగేశ్వరరావు, ప్రవీణ్ తదితరులున్నారు.

## కళ్లకు గంతలు కట్టుకొని పంచాయితీ కార్యదర్శుల నిరసన

*నేరేడుచర్లటౌన్ మే 2 ప్రభాతవార్త*



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేస్తూ జివో విడుదల చేయాలని గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్‌కాలంగా గుర్తించాలని తదితర డిమాండ్లతో చేస్తున్న సమ్మె మంగళవారం 5వ రోజు నేరేడుచర్లలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ జూనియం కార్యదర్శులు సందీప్‌రెడ్డి, వెంకట్, సంజీవ, రమ, హేమలత, సుజాత, అరుణశ్రీ, పొలిశెట్టి శ్రీను, పద్మ, వెంక టేష్, శివకృష్ణ తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ ఆర్‌టిసి ఉద్యోగిని మృతి

*మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త*



చికిత్స పొందుతూ ఆర్‌టిసి ఉద్యోగిని మృతిచెందిన ఘటన మంగళవారం మిర్యాలగూడలో చోటు చేసుకుంది. ఒకటో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ ఆర్‌టిసి డిపోలో పనిచేస్తున్న బుసిరెడ్డి విజయలక్ష్మి(45) ఏప్రిల్ 27న తన కొడుకుని బెదిరించేందుకు మజ్జిగలో ఎలుకల మందు కలుపుకుని తాగింది. రెండు రోజుల వరకు ఎవరికి చెప్పకుండా ఉండటంతో ఆరోగ్యం క్షీణించగా సభ్యులు గుర్తించి చికిత్స కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో విజయలక్ష్మి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో పట్టణ ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు. విజయలక్ష్మి మృతదేహాన్ని డిపో మేనేజర్ పాల్, ఇతర ఉదో్యగులు సందర్శించి నివాళులర్పించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్

*చిట్యాల, మే 2 ప్రభాతవార్త*



పట్టణంలోని 3వ వార్డుకు చెందిన సిరపంగి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, వరకాంతం నరేందర్‌రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రఘుమారెడ్డి

*చిట్యాల రూరల్, మే 2 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని పెదకాపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడద్డి మంగళ వారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల పేర్ల నమోదు రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు. తీసుకు వచ్చిన ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## మట్టపల్లి ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

*మఠంపల్లి మే 2 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం ఆలయంలో జరిగింది. ఇట్టి ప్రమాణ స్వీకారోత్సవాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖ మిర్యాలగూడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఇ.రమేష్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని 14 మంది పాలక మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైది రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హాజరై పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముడావత్ పార్వతి కొండానాయక్, ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిఎఫ్ వర్క్ 2023 జాతీయ సమైక్యతకు గొడ్డలి పెట్టు

## : విఠపు బాలసుబ్రహ్మణ్యం

నల్లగొండ టౌన్, మే 2 ప్రభాతవార్త



అఖిల భారత ఉపాధ్యాయ ఉద్యమ జాతీయ నాయకులు, యుటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ అమరజీవి దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా మంగళవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర లాంఛనంగా ప్రారంభిస్తున్న కుటుంబ సంక్షేమ నిధి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తలెట్టిన నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ 2023 జాతీయ సమైక్యతకు గొడ్డలి పెట్టు లాంటిదని, మత మౌఢ్యం గల దేశాలలో మాదిరిగా పూర్వ ప్రాథమిక విద్య నుండి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు పూర్వకాలంలో ప్రాచీన భారతదేశంలో అవలంభించిన హిందూ వాదాన్ని చొప్పించాలని కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతుందని, దేశ చరిత్రను పూర్తిగా వక్రీకరిస్తూ ఇతర మతాల రాజుల చరిత్రను పుస్తకాల నుండి చెరిపి వేస్తున్నారని అందువల్ల రాబోయే తరాలకు వాస్తవాలు తెలియకుండా పోతాయని, ఇది జాతీయ సమైక్యతకు మంచిది కాదని తెలిపారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ నిధి అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని, రామిరెడ్డి ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సంక్షేమానికి ఒక విధానం ఉండాలని కోరుకునే వాడన్నారు. వారి మేధస్సు నుండి పుట్టిన ఆలోచనే ఈ కుటుంబ సంక్షేమ నిధి కార్య క్రమమన్నారు. దీనిలో సంఘం లోని ప్రతి ఒక్కరు సభ్యులుగా చేరి వివిధ కారణాల వలన మరణించిన సభ్యుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కుటుంబ సంక్షేమ నిధి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు, సిహెచ్. దుర్గాభవాని, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, సంయుక్త, కృష్ణమూర్తి, మాణిక్‌రెడ్డి, రాజశేఖంరెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# భార్యాభర్తల మనస్పర్ధలతో ఇరువురి మృతి

నల్లగొండ టౌన్, మే 2 ప్రభాతవార్త

భార్యాభర్తల గొడవల మధ్య ఒకరు క్రిమిసంహారక మందు తాగి, మరొకరు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు మంగళవారం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ సీఐ రౌతు గోపి తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని 11వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన చల్ల సుదర్శన్(31) పట్టణంలోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నాడు. గత సంవత్సరం తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామానికి చెందిన యువతితో వివాహమైంది. గత నెలలలో భార్యాభర్తల మధ్య తగాదాలు రావడంతో ఏప్రిల్ 1న అతని భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపం చెందిన సుదర్శన్ ఏప్రిల్ 11న క్రిమిసంహారక మందు సేవించాడు. చికిత్స నిమిత్తం అతడిని ఆసుపత్రికి తరలించగా సుదర్శన్ చికిత్స పొందుతూ మే 1వ తేదీన అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుని సోదరుడు లింగస్వామి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా అక్కలాయగూడెం ప్రాంతానికి చెందిన పసుపులేటి చిట్టయ్య(50) సంగారెడ్డిలోని రాజోల్ గ్రామపంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. వీరిరువురికి గత కొంత కాలం నుండి మనస్పర్ధలు రావడంతో తెల్లవారుజామున అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి పాప, బాబు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాధు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొనుగోలు కేంద్రానికి తాళం వేసిన రైతులు

నాంపల్లి, మే 2 ప్రభాతవార్త



నాంపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొద్ది రోజులుగా లారీలు రాలేదని, గన్ని బ్యాగులు లేవని రైతులు తీవ్ర ఆందోళన చెందగా జిల్లా ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించారు. ఆ సంతోషాన్ని రైతులకు దక్కకుండా హమాలీలు క్వింటాలుకు రైతులు హమాలీ ఖర్చులకు రూ. 52 చెల్లిస్తుండగా రైతులు చెల్లించే డబ్బు సరిపోవడం లేదని అదనంగా రూ. 2 వేల నుండి 5 వేలు వరకు చెల్లిస్తేనే వారి ధాన్యాన్ని తూకం వేస్తామంటూ హమాలీలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డబ్బులు లేని రైతులు తమ వరి ధాన్యాన్ని తూకం వేయాలని హామీలను అడిగినా హమాలీలు పట్టించుకోలేదు. అదనపు డబ్బులు ఇచ్చిన రైతులకు చెందిన ధాన్యం తూకం వేస్తూ ఇవ్వని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారీలు ప్రవేశించి నిజమైన రైతులను నిలువునా ముంచుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం తీసుకువచ్చిన రైతులే క్రమం పాటించడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. హామాలీలు డబ్బులు ఇవ్వని రైతుల ధాన్యం తూకం వేయకపోడంతో వ్యవసాయ మార్కెట్ గేటుకు తాళం వేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ అంబటి ఆంజనేయులు కొనుగోలు కేంద్రానికి చేరుకుని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఈవో శ్రీరాములును క్రమపద్ధతిలో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని ఆమె అధికారులకు సూచించారు. రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, రైతుల వద్ద నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# విఓఎల సమస్యలు పరిష్కరించాలని మోకాళ్లపై నిరసన

మాడ్గులపల్లి, మే 2 ప్రభాతవార్త



తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని విఓఎలు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె 17 రోజులకు చేరింది. మంగళవారం సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి సంపూర్ణ మద్ధతు ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. విఓఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు అందించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమెృకు సిఐటియు సంపూర్ణ మద్ధతునిస్తోందన్నారు. విఓలతో కలిసి మోకాళ్లపై నిలబడి చెవులో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. విఓఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఎల సంఘం అధ్యక్షురాలు జిల్లా పుష్ప, దానియేలు పద్మ, యాదమ్మ, సంతోషి రేణుక, విష్ణుమూర్తి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీల కార్యదర్శుల సమ్మెకు వైస్ ఎంపిపి మద్ధతు

వేములపల్లి, మే 2 ప్రభాతవార్త




తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత సమ్మె మంగళవారం నాటికి ఐదోరోజుకు చేరింది. జూనియర్ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత సమ్మెకు వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధని సంఘీభావం ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో హరితహారం పల్లె ప్రకృతి వనాలు స్మశాన వాటికలు, డంపింగ్ యార్డుల నిర్మాణంలో వన నర్సరీల ఏర్పాటులో సీనియర్ పంచాయితీ కార్యదర్శులతో పాటు పనిచేసిన ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సమ్మె కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పూర్తి బాధ్యతలు పంచాయితీ కార్యదర్శులు మాత్రమే చేయడం జరిగిందన్నారు. పంచాయితీ కార్యదర్శులను గుర్తించి రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే

వేములపల్లి, మే 2 ప్రభాతవార్త



వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో మంగళవారం ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ సంఘం అధ్యక్షులు పురుషోత్వం జెండా ఆవిష్కరించి అమర వీరులకు జోహార్లు అర్పించిన అనంతరం యూనియన్ సభ్యులు ట్రాక్టర్లలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమదోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికులకు స్ఫూర్తినిస్తూ వేసిన ముందగే మేడే అన్నారు. ఈకార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు సర్దార్ సైదులు, శీలం వెంకన్న, పల్లె దుర్గయ్య, పల్లె గోవర్ధన్, గుర్రం జీవన్‌రెడ్డి, పిట్టల నవీన్‌తోపాటు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపిన గుర్రం సత్యం

మునుగోడు, మే 2 ప్రభాతవార్త



సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు విధులు సక్రమంగా నిర్వహించి పచ్చని పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచ్‌లతో పాటు పంచాయితీ కార్యదర్శులు కూడా కీలకభూమిక పోషించారని, వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

చిట్యాల రూరల్, మే 2 ప్రభాతవార్త

చిట్యాల మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా అధికారి మహ్మద్ మహబూబ్, జిల్లా కార్యదర్శి ఇమాం కరీం సహకారంతో ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. ఈ నెల 31 వరకు నిర్వహించనున్న శిక్షణా శిబిరాలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాకీ శిక్షకుడు ఓర్సు విజయ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, విద్యా కమిటీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, నూతి వెంకటేష్, మోర ధనుంజయ్, పున్న విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలకు బిటిరోడ్డుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

చందంపేట,2మే,(ప్రభాతవార్త):

గ్రామాలకు బిటిరోడ్డుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం చందంపేట మండలం గుంతల తండాలో రూ.1.80కోట్లతో బిటిరోడ్డు రెన్యువల్,కంబాలపల్లి పిడ్యాడి రోడ్డు నుండి గుంతల తండావరకు ,రూ.2.80కోట్లతో పాత కంబాలపల్లిలో బిటిరోడ్డు రెన్యువల్, గుంతల తండా 3/220కి.మీ.నుంచి కాచారాజుపల్లి వరకు , పొగిళ్ల గ్రామంలోరూ.3.40కోట్లతో కంబాలపల్లినుండి పొగిళ్లరోడ్డు 5కి.మీ నుండి 12/500 వరకు , కంబాలపల్లి గ్రామంలో రూ.1.23కోట్లతో కంబాలపల్లి నుండి పొగిళ్ల రోడ్డు వరకు మరమ్మమత్తులు చేపడుతున్న బిటి రోడ్లకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితినుంచి మండల కేంద్రానికి వచ్చే రోడ్లను బిటిరోడ్డుగా చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నున్సవత్ పార్వతిచందునాయక్, జెడ్పిటిసి నేనావత్ బుజ్జి లచ్చిరాం, మాజి ఎంపిపిలు ముత్యాలసర్వయ్య, ఏర్పుల గోవింద్ యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి



శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్‌రెడ్డి,స్థానిక సర్పంచులు జటవత్ రోజ రవినాయక్ , మదిమడుగు రవి,ఎంపిటిసి రమావత్ బేబి,రమావత్ మోహన్,కృష్ణ,గన్నెబోయిన మల్లేష్‌యాదవ్ ,బెజవాడ వెంకటయ్య, గోసుల అనంతగిరి , బొద్దికూరా మహాలక్ష్మయ్య, సయ్యద్, బొడ్డుపల్లి కృష్ణ, ఎంపిడివో రాములునాయక్, ఏఈ రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి చేరుతున్న ఎర్రదండు

చింతపల్లి,2మే,(ప్రభాతవార్త):



ఇంటింటికి సిపిఐ ప్రచారంలో భాగంగా17వ రోజు చింతపల్లి మండల కేంద్రంలో మంగళవారం పలు గ్రామాలలో బైక్ ర్యాలి నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో , ఆటపాటలతో ప్రజలను ఆకట్టుకున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి చింతపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ నల్లగొండ సమగ్రాభివృద్ధికి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉజ్జిని యాదగిరిరావు, ఆర్. అంజయ్య నాయక్; పల్లె నరసింహ, పల్లా దేవేందర్‌రెడ్డి, బి. వెంకటరమణ, ఎండి. మైనొద్దిన్, పోలె వెంకటయ్య, బుచ్చిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి,కనకాచార్, శైలేష్. ఆంజనేయులు, ఆరెకంటి రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, శేఖరాచారి, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదల ఆరోగ్య భద్రతకు భరోసా

హుజూర్‌నగర్‌రూరల్ మే 2 (ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ షేక్ సలీమారంజన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామానికి చెందిన సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు ఏపూరి వీరమ్మ, మేకపోతుల రమ్య, అమరబోయిన లింగమ్మ, పొర్లనబోయిన సైదమ్మ , జొన్నలగడ్డ నాగమణి, మెండెం లింగమ్మ, ముదిగొండసైదమ్మలకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు. నారోగ్యానికి గురై పలు ఆస్పత్రులలో చికిత్స పొందిన అర్హులైన ప్రతి ఒక్కరికీ సిఎం రిలీఫ్‌ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందజేస్తామని పేదల ఆరోగ్యంపాలిట సంజీవనిలా సిఎం సహాయనిధి పథకం తోడ్పాటునిస్తుందని అన్నా రు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తు_ందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు గండు సైదులు, షేక్ అలీంపాషా, ఆవుల వెంకటయ్య, గండు చినసైదులు,



చిమట సైదులు, తాళ్ల వెంకన్న, నందిగామ రాములు, మాద్దుల కనకయ్య, బత్తిని నాగరాజు, వట్టెపు మధు, కాంపాటి శ్రీను, స్థాని క బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం

త్రిపురారం,2మే,(ప్రభాతవార్త):



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు,కాంటాలు వేసిన ధాన్యాన్నిఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకుంటామని, రైతులు అధైర్య పడొద్దు అని,మీకు అండగా ఉంటామని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని రాగడప, లచ్చతండా, వస్రాతండా ,మాటూరు,చెన్నాయిపాలెం, తదితర కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమ్యాల బుచ్చిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కాంటాలు వేసిన ధాన్యం తరలించకపోవడంతో వర్షాలకు తడుస్తున్నాయని, తరుగు పేరుతో మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని రైతులు వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన వారు ఫోన్లో సంబంధిత అధికారులతో మాట్లాడారు. వారివెంట నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి , తదితరులు ఉన్నారు.

# బ్రిడ్జిల నిర్మాణాలతో అద్భుత ఫలితాలు

## ..నియోజవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకే అభివృద్ధి పనులకు శ్రీకారం

చందంపేట,2మే.(ప్రభావార్త):

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రయోజనాలలో బ్రిడ్జిల నిర్మాణం అత్యంత కీలకం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం చందంపేట మండలం బొల్లారం వద్ద5.50కోట్లతో బొల్లారం అక్కరం మధ్యలో బ్రిడ్జి నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఉక్కు సంకల్పంతో బ్రిడ్జిల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని అన్నారు.గుత్తేదారులు వీటి నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.నాణ్యతలో లోపంఉన్నా, నాసిరకం నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేదిలేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నున్సవత్ పార్వతిచందునాయక్, జెడ్పిటిసి నేనావత్ బుజ్జి లచ్చిరాం, మాజి ఎంపిపిలు ముత్యాలసర్వయ్య, ఏర్పుల గోవింద్



యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, టివిఎన్‌రెడ్డి,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్‌రెడ్డి, రమావత్ మోహన్,

కృష్ణ,బొద్దికూరా మహాలక్ష్మయ్య, పరిపూర్ణచారి,బొడ్డుపల్లి కృష్ణ, పాపానాయక్, తరి గోవర్ధన్‌లాల్ సింగ్, పంతు నాయక్, ఎంపిడివో రాములు నాయక్, నేనావత్, చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

## ...జిల్లా వ్యవసాయ వాతావరణ శాఖ

త్రిపురారం,2మే,(ప్రభాతవార్త):

ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా వ్యవసాయ వాతావరణ విభాగం అందించిన సమాచారం మేరకు ఈ నెల 3నుండి 7వరకు ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు తమ ధాన్యం రాశులను పల్లపు ప్రాంతాల్లో నిలువ చేసుకోవడంతోపాటు, టార్పాలిన్ కప్పుకోవడంలాంటి జాగ్రత్తలు పాటించాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రంధాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి

నార్కట్‌పల్లి, మే 2 (ప్రభాతవార్త

గ్రంథాలయాలలో సభ్యత్వ నమోదు చేసుకుని వాటి అభివృద్ధికి ప్రత ఒక్కరూ తోడ్పడాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్ల మల్లికార్జున్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన నార్కట్‌పల్లి శాఖా గ్రంథాలయాన్ని స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి సందర్శించి మాట్లాడారు.నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి గారి నిధుల నుండి గ్రంథాలయంలో టాయిలెట్ల నిర్మానానికి గగాను రూ.1.5 లక్షలు మంజూరైనట్లు వారు తెలిపి ఎంపిపికి అందజేశారు.అదే విధంగా గ్రంథాలయ అభివృద్ధికి ప్రజలు కూడా ముందకు రావాలనిఆయన కోరారు.కార్యక్రమంలో ఎంపిటిసిలు దుబ్బాక పావని శ్రీధర్, పుల్లెంల ముత్తయ్య, సర్పంచ్‌లు అలుగుబెల్లి సత్తిరెడ్డి, కొత్త నరసింహ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిపిఐలో చేరిక

నేరేడుచర్లటౌన్ మే 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీలోని వివిధ వార్డులకు చెందిన పలువురు యువకులు సిపిఐలో చేరగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధనుంజయనాయుడు మాట్లాడుతూ స్థానికసమస్యలపై సిపిఐ నాయకత్వం ఎప్పటికప్పుడు పోరాడుతున్న తీరు చూసి అనేకమంది యువకులు కమ్యూనిస్టుపార్టీలో చేరుతున్నారన్నారు. నేరేడుచర్ల పట్టణంలోని పలు వీధులకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని, ఇంకాసగం రోడ్లకు సిసిరోడ్లు వేయలేదని, పట్టపగలే వీధిదీపాలు వెలుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణలోని యువతకు వారి చదువుకు తగ్గ ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. గత ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నెలకు



రూ.3వేల భృతి ఇస్తామన్న ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, బత్తుల శ్రీనివాస్, కొండా అంజయ్య, దైదుల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబైన కళ్లేపల్లి బంగారు మైసమ్మ దేవస్థానం

దామరచర్ల మే 2 ప్రభాతవార్త

మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో వెంచేసియున్న బంగారు మైసమ్మతల్లి జాతర మహోత్సవాన్ని ఈనెల 6నుండి8 వరకు నిర్వహించనుండగా భక్తుల కొరకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వందేళ్ల చరిత్ర కలిగి న కళ్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవాలయం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలుఆరాధిస్తారు. ప్రతి గురు, ఆదివారాలలో మొక్కులు చెల్లిం చేందుకు పెద్ద ఎత్తున తరలివస్తారు. ప్రతి రెండేళ్లకొకసారి ఆనవాయితీగా నిర్వహించే జాతరకు తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా మహారాష్ట్ర, రాజస్థాన్ నుండి కూడా లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. ఈనెల 6న నూతనంగా





తయారు చేయించిన ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకోవడంతో జాతర ప్రారంభమవుతుందని, 7వ తేదీ అమ్మవారికి పంచామృతాభిషేకం, చంద్రవట్నం వేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారని, 8వ తేదీ బోనాలు సమర్పించిన అనంతరం ఉత్సవమూర్తులను కళ్లేపల్లి గ్రామంలో ఊరేగింపు చేస్తారని ఆలయ కార్యనిర్వహణ అధికారిగుజ్జుల కొండారెడ్డి, దేవస్థానం చైర్మన్ పాచ్యా నాయక్‌లు తెలిపారు. భక్తుల రద్దీని తట్టుకునేందుకు చలువ పందిళ్లు, ఐరన్ బారికేడ్లతో క్యూలైన్లను ఏర్పాటు చేయడమే గాకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తోపాటు బొత్తలపాలెం గ్రామంనుండి కళ్లేపల్లి దేవాలయం వరకు సిసి కెమెరాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆలయం సమీపంలోనే గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం కూడా ఏర్పాటు చేయడంతో ఈసారి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి

చందంపేట,2మే,ప్రభాతవార్త:

చందంపేట, నేరేడుగొమ్ము మండలాలను సస్యశ్యామలం చేసేందుకు అంబ భవాని, పొగిళ్ల కంబాలపల్లి లిఫ్టులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారంమన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చందంపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని పొగిళ్ల గ్రామంలో 34లక్షలు, కంబాలపల్లిలో 70లక్షలు, పాతకంబాలపల్లి గ్రామంలో 45లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. సర్వాంగ సుందరంగా గ్రామాలు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కలిగించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో గోపిరాం, ఎంపిపి నున్సావత్ పార్వతిచందునాయక్, జెడ్‌పిటిసి నేనావత్ బుజ్జి లచ్చిరాం, మాజీ ఎంపిపిలు ముత్యాలసర్వయ్య, ఏర్పుల గోవింద్ యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్‌రెడ్డి,స్థానిక సర్పంచులు జటవత్ రోజ రవినాయక్ ,మదిమడుగు రవి,ఎంపిటిసి రమావత్ బేబి,రమావత్ మోహన్,కృష్ణ,గన్నెబోయిన మల్లేష్‌యాదవ్ ,బెజవాడ వెంకటయ్య, గోసుల అనంతగిరి , బొద్దికూరా మహాలక్ష్మయ్య, సయ్యద్, బొద్దుపల్లి కృష్ణ, ఎంపిడివో రాములునాయక్, తహసీల్దార్ దేవదాసు, ఏఈ రాజు, అధికారులు తదితరుల పాల్గొన్నారు.



# వంటావార్పుతో పంచాయితి కార్యదర్శుల వినూత్న నిరసన

త్రిపురారం,2మే,ప్రభాతవార్త:

తమ సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని పంచాయితి కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరసన సమ్మె మంగళవారానికి 5రోజుకు చేరుకుంది. పంచాయితి కార్యదర్శులు ఆయా గ్రామాలలో ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నాలుగేళ్ల పూర్తి అయిన తమ సర్వీసును క్రమబద్ధీకరించాలంటూ వారు చేస్తున్న సమ్మెకు పలు ప్రజా సంఘాలు, బిఎస్పీ సాగర్ ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు, రాజు, ప్రసాద్ తమ సంఘీభావం తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శులు జి.అవినాష్, పట్టేం భిక్షపతి, అజ్మత్, శ్యాంసుందర్‌రెడ్డి,వాణి, జ్యోతి, రాధిక, అనూష,



సతీష్‌రెడ్డి, మాతంగి ప్రసాద్, ఆదాస్ శ్రీనివాస్, పరందాములు, అరుణ,భిక్షంనాయక్, వసుందర, మదన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ రేషన్‌షాప్‌లకు దరఖాస్తులు చేయాలి

మేళ్ళచెరువు మే 2 ప్రభాతవార్త

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు మాట్లాడుతూ మండలంనకు నూతనంగా 7 ప్రభుత్వ రేషన్ దుకాణములు మంజూరయ్యాయని, ఆసక్తి గలవారు ఈనెల 15వ తేదిలోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మేళ్ళచెరువు 1 బిసి ఏ జనరల్, మేళ్ళచెరువు 2 బిసి బిజనరల్, మంగలికుంటతండా ఎస్‌టి జనరల్, నల్లబండగూడెం బిసి బి జనరల్, రామాపురం బిసి ఇ జనరల్, వేపలమాదారం ఓసి స్పోర్ట్స్, వెంకటరామాపురం బిసి బి మహిళ, ఈ వర్గాలకు చెందిన వారు ఈనెల 15వ తేది లోపులో 10వ తరగతి విద్యార్హత కలిగి 18 సంవత్సరములనుండి 40 సంవత్సరాల మధ్యగల వయసు గలవారుస్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డ్ జతపరిచి తమ తమ దరఖాస్తులు తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. ఈసమావేశంలో ప్రజాప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ గ్రామపంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

మేళ్ళచెరువు మే 2 ప్రభాతవార్త



స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం జూనియర్ గ్రామపంచాయితీ కార్యదర్శుల సమ్మె శిబిరంలోమద్దతుగా సంఘీభావంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోవిందన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ గ్రామపంచాయితీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని, న్యాయమైనకోర్కెలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి భావనఆదినారాయణతోపాటు అన్ని గ్రామాల గ్రామపంచాయితీ జూనియర్ కార్యదర్శులు, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# వెంకటరామాపురంలో ఇంటింటికి టిడిపి

మేళ్ళచెరువు మే 2 ప్రభాతవార్త



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో మంగళవారం ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించి నూతనసభ్యత్వాన్ని నమోదు చేశారు. తెలుగుదేశం పాలనలో ఉమ్మడి రాష్ట్రంలోజరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలనువివరించారు. ఈ కార్యక్రమాలలో మండవ వెంకటేశ్వర్లుగౌడ్, చినపంగు నాగరాజు, గుండు వెంకటేశ్వర్లు,రాములమ్మ, ముక్కంటి, రమణ,సాయి, అరుణతోపాటు పలువురు నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితి కార్యదర్శుల సమ్మె

చింతపల్లి,2మే,ప్రభాతవార్త:



ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలని,జూనియర్ పంచాయితి కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 5వరోజు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019నుండి విధులు నిర్వహిస్తున్న తమను సిఎం కెసిఆర్ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి 4 సంవత్సరాలు గడుస్తున్నా నేటివరకు అమలుకు నోచుకోలేదన్నారు. గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, పల్లె ప్రగతి పథకాలు చురుగా నిర్వహించిన తమను గుర్తించడంలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో జెపిఎస్ కోఆర్డినేటర్ రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దివ్య, హరికృష్ణ, నీలిమ, ప్రదీప్, వంశి, కృష్ణ, వివిధ గ్రామ పంచాయితిల కార్యదర్శులు పాల్గొన్నారు.

## వంటావార్పుతో వివోఏల నిరసన

**చింతపల్లి,2మే,ప్రభాతవార్త:**
ఇందికాంతి పథకంలో విధులు నిర్వహిస్తున్న వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు జంగయ్య అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో వ ఇవ ఓఏలు చేస్తున్న సమ్మె మంగళవారం వ రోజుకు చేరుకోగా, వంటావార్పుతో వినూత్న నిరసన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో వివోఏల చేత ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని,కష్టానికి తగ్గ వేతనం అందడం లేదని ఆయన అన్నారు. ఐకెపివివోఏ ల సమస్యలు పరిష్కరించాలని, వారి న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని వివోఏలు డిమాండ్ చేశారు. కనీసవేతనం 26వేలు ఇవ్వాలని, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని మేఘమాల డిమాండ్ చేశారు. అర్హులైన వివోఏలను సిసిలుగా ప్రమోట్ చేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ముఖ్య మంత్రి దృష్టికి వెళితేనే తమ సమస్యలు పరిస్కారం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేఘమాల, అమృత, నిర్మల, బేబి, విజలక్ష్మి, అనిత,మాధవి, సునీత, విజయరాణి, చైతన్య,మంజుల, యాదగిరి, శ్రీలత, తదితరులు, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

**గుర్రంపోడ్, మే 02, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు పూడికతీత పనులను చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్ళి పనులను పరిశీలించి వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎంపిడివో శ్రీపాద సుదాకర్, ఎస్సీ సెల్ మండల ప్రధానకార్యదర్శి మేడి వెంకన్న పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

**గుర్రంపోడ్, మే 02, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండలం మొసంగి గ్రామపంచాయితీ పరిధిలోని ఏరెడ్లగూడెం గ్రామలో సిసి రోడ్లు పనులను ప్రారంభించి అనంతరం ఎంపిపి నిధుల నుండి మంజూరు అయిన చేతిపంపును ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా గ్రామ పంచాయితీలకు అధిక నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, సర్పంచ్ ఎనమల కృష్ణప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, లింగారెడ్డి, ఏరెడ్ల వెంకట్‌రెడ్డి, ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి,వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ డ్యాం స్పిల్‌వే ను పరిశీలించిన ఈఎన్‌సి

**నాగార్జునసాగర్, మే 02, ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్ డ్యాం స్పిల్‌వే పనులను మంగళవారం ఈఎన్‌సి మురళీధర్‌రావు ప్రాజెక్టు ఎస్ఈ ధర్మనాయక్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రూ. 19.99కోట్లతో జరుగుచున్న కాంక్రీట్ మిక్సింగ్, బ్లాక్స్ ఫిల్లింగ్ తదితర అంశాలను వారు పరిశీలించారు. అనంతరం జరుగుచున్న పనులపై అధికారులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈఈ మల్లిఖార్జున సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

**వలిగొండ, ప్రభాతవార్త :**
ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సీపీయం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని పహిల్వాన్‌పురం, టేకులసోమారం, వర్కట్‌పెళ్ళిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వ అధికారులు ధాన్యం కొనుగోళ్ళను నిర్లక్ష్యం చేస్తున్నారని, లారీల కొరత నివారించాలని, తరుగు పేరుతో మిల్లర్లు దోపిడీ చెందుతున్నారని, రైతులు నిల్వ చేసిన ధాన్యం వర్షం వల్ల తడిసిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు వెంటనే కొనుగోల్లు వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరిక శ్రీశైలంరెడ్డి, మెట్టు రవీందర్‌రెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, దండెం నర్సిరెడ్డి,



వెంకటేధం, ముత్యాలు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలి: సిఐటియు

**తిప్పర్తి, మే 02, ప్రభాతవార్త:**
వెల్ఫేర్ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకి రూ. 6వేలు ఫించన్ సౌకర్యం కల్పించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ బీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణ కార్మిక సంఘం విస్తృత సమావేశం జరిగింది. గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణను వెనక్కి తీసుకోవాలని నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని పెండింగ్‌లో ఉన్న వెల్ఫేర్ బోర్డు కార్డులను వెంటనే ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న వెల్ఫేర్ బోర్డు భీమాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అంబేద్కర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. గౌరవఅధ్యక్షులుగా మెర్సు భిక్షం, అధ్యక్షులుగా వంగూరు సైదులు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం ప్రసాద్, ఉపాధ్యక్షులు కత్తుల సైదులు, సహాయ కార్యదర్శి పంగరెక్క శ్రీను, కోశాధికారి చెడుపల్లి



సురేష్,కమిటీ సభ్యులు పల్లె కృష్ణ, పోకల జానయ్య, కిన్నెర నాగేంద్రబాబు, దారముల నాగయ్య, ఈ కార్యక్రమంలో పల్లె జానయ్య, చెరుకుపల్లి సురేందర్, వంగూరి గిరి,జూకురి రమేష్, వంగూరి జానయ్య, పల్లె నాగయ్య, కిన్నెర వెంకన్న, గుణశేఖర్, నవీన్, మధుసూదన్, సుధాకర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో సత్తా చాటినమహాత్మాజ్యోతిబా పూలే గురుకుల కళాశాల విద్యార్థులు

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**
జాతీయస్థాయి ఐఐటి ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మీషన్ల కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలో జెఈఈ మెయిన్స్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల కళాశాలలకు చెందిన 22 మంది విద్యార్థులు సత్తా చాటి జెఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని నాగార్జునసాగర్ బాలుర కళాశాల నుండి 6మంది విద్యార్థులు, మూసీ ప్రాజెక్టు జూనియర్ బాలుర కళాశాల, నార్కట్‌పల్లి నుండి 4మంది విద్యార్థులు, కొల్లిముంతలపహాడ్ బాలుర కళాశాల, దేవరకొండ నుండి 4మంది విద్యార్థులు, తుమ్మడం మరియు దామరచర్ల బాలికల కళాశాల మిర్యాలగూడ నుండి 6 మంది విద్యార్థులు అర్హత సాధించగా మునుగోడు బాలిక కళాశాల 1, అనంతగిరి బాలికల కళాశాల కోదాడ నుండి 1 అర్హత సాధించారు. వీరందరిలో నాగార్జునసాగర్ నుండి ఏ.రాము అనే విద్యార్థి అత్యధిక మార్కులు సాధించగలిగారని, అర్హత సాధించిన విద్యార్థులకు వారి సాధనలో కృషి చేసిన ఆయా కళాశాలల అధ్యాపకులకు నల్లగొండ జిల్లా మహాత్మాజ్యోతిబా పూలే గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ యం. షకినా ఒక ప్రకటనలో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## మెగా హెల్త్ స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్ మే 02, ప్రభాతవార్త:**



నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులకు నకిరేకల్ లేబర్ ఆఫీస్ కామెన్ సర్వీస్ సెంటర్ మరియు హెల్త్ కేర్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా హెల్త్ స్క్రీనింగ్ క్యాంపును నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంటెండ్ రమావత్ పాషా, శేషరత్నం, జెడ్పిటిసి మాధ ధనలక్ష్మినాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ గడ్డం లక్ష్మినరసింహస్వామి,రాచకొండ వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**నల్లగొండ టౌన్, మే 02, ప్రభాతవార్త:**



ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఆర్డీవో సురేష్‌రెడ్డి, నల్లగొండ ట్రాఫిక్ సిఐ శ్రీనివాసు, నల్లగొండ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ట్రస్మా జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు, డివిజన్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్‌రెడ్డి, టౌన్ ప్రసిడెంట్ పోలోజు నాగేంద్రబాబు, డి. నల్లగొండ ప్రైవేట్ స్కూల్ యూనియన్ మెంబర్స్ అధ్యక్షుడు వల్కి బాలరాజు, ఉపాధ్యక్షులు భీమనపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి బండారు నవీన్‌కుమార్, కార్యదర్శి వీరమాల్య ముత్యంగౌడ్, కోశాధికారి బైరగోని హరీష్‌గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బైరగోని సైదులు, కొండేటి డేవిడ్, అక్కనపల్లి అంజి, కృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ పురపాలికలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్ మే 02, ప్రభాతవార్త:**

నకిరేకల్ పట్టణంలో రూ. 26కోట్లతో సాగుతున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ పనులను మంగళవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించి వారు మాట్లాడుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా రోడ్డు మధ్యలో నుంచి 50ఫీట్ల మేర రహదారి విస్తరణ పనులు చేపట్టామన్నారు. రోడ్లపైకి ఉన్న నిర్మాణాలు, దుకాణాలు ఇళ్ళ స్లాబుల ముందు బాగాలు తొలగింపు ప్రక్రియ తొందరగా పూర్తి చేయాలన్నారు. నకిరేకల్ పురపాలికలో జరుగుతున్న అభివృద్ధి పనులకు స్థానికులు, వ్యాపారస్తులు సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ టౌన్ అధ్యక్షులు సైదిరెడ్డి, కౌన్సిలర్ బిక్షంరెడ్డి, మున్సిపల్ కమీషనర్



బాలాజీ నారీ రామచంద్రు, గుర్రం గణేష్, సైదులు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీ వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త, మే 2:**

హాలియా మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో చేసిన అభివృఇ్ధ పనులను, ప్రజా సమస్యలను మంగళవారం ఉదయం ఎమ్మెల్యే నోముల భగత్ పర్యటించి పరిశీలించారు. ఈసందర్భంగా అభివృద్ధి పనుల్లో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు చేసిన ప్రాంతాలకు వెళ్లిన ఎమ్మెల్యే భగత్‌కు కాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అభివృద్ధికి నోచుకొని రోడ్లను సీఎం కేసీఆర్ సారధ్యంలో అభివృద్ధి చేయడం, ఎమ్మెల్యే తమ ఇంటికి వచ్చి సమస్యలను తెలుసుకోవడం సంతోషంగా ఉన్నదని కాలనీవాసులు పేర్కొన్నారు. అదే విధంగా టెక్నికల్ సమస్యలతో అగిపోయిన అభివృద్ధి పనులను అక్కడిక్కడే కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే పనులను పూర్తి చేయాలని అదేశించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, ప్రసాద్‌నాయక్, సురభి రాంబాబు, చాపల సైదులు, డొనిమిక్, అన్వర్, బందిలి సైదులు, ఉర్లగండ వెంకటయ్య, రావులపాటి



ఎల్లయ్య, గోపిశెట్టి సైదులు, రావిళ్ల చెన్నయ్య, జానకిరాములు, సైదాచారి, అంజనేయులు, కొండేటి అశోక్, షకీల్, రామలింగం, కృష్ణ, తిరుమల్, నాగరాజు, అఖల్, భాస్కర్, హేమానాయక్, మున్సిపాలిటీ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొని మద్దతు ధర చెల్లించాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవలని జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి డిమాడ్ చేశారు. ఆలేరు నియోజకవర్గంలో కొనసాగుతున్న సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క పాదయాత్రకు సంఘీభావం తెలిపి దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అకాల వర్షాలకు రైతుల కష్టం నీటిపాలు అయిపోయిందని, వారికి నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ పమేలా సత్పత్తికి వినతిపత్రం అందజేశారు. అకాల వర్షాల మూలంగా ఐకేపీ కేంద్రాల్లో పోసిన ధాన్యం కొట్టుకుపోయిందన్నారు. ఐకేపీ కేంద్రాలలో ఉన్న ధాన్యంకు ప్రభుత్వమే బాధ్యత వహించి నష్టపరిమారం చెల్లించాలన్నారు. అధికారులు ఐకేపీ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎగుమతి దిగుమతి చేసే దగ్గర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దాని మూలంగా అకాల వర్షాలు వచ్చినప్పుడు ఐకేపీ కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన వరి ధాన్యం ప్రకృతి వైపరీత్యాలకు గురి కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఐకేపీ కేంద్రాల్లో గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు. కాంటాలు వేసిన వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు పడే విదంగా చర్యలు



తీసుకోవాలని కోరారు. అధికారులు తక్షణమే ఐకేపీ కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే బేషరత్తుగా తేమని చూడకుండా కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, రాష్ట్ర కిసాన్ సేన అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ ఎంపీ సిరిపల్ల రాజయ్య, టీపీసీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెపోటు నివారణపై అవగాహన

**రాజాపేట, ప్రభాతవార్త :**

కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ విజయ్ ఆధ్వర్యంలో గోపగాని బాలమణి, తహసిల్దార్ రవికుమార్ పాల్గొని గుండెపోటు నివారణ చర్యల్లో భాగమైన సీపీఆర్‌పై శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రస్తుత కాల పరిస్థితుల్లో వయస్సుతో సంబంధం లేకుండా అన్ని రకాల వ్యక్తులు గుండెపోటు ప్రమాదానికి గురై అనేకమంది చిన్న వయస్సులో చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. అకస్మికంగా సంబవించే గుండెపోటు నివారణ చర్యలు సీపీఆర్ ద్వారా శిక్షణ పొంది ప్రమాదంలో గుండెపోటు గురైన వారిని బ్రతికించడానికి చాలా ఉపయోగకరమని, దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ సిబ్బంది ఐసీడీఎస్



సిబ్బంది, స్థానిక నాయకులు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ, శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పల్‌రెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో టీచర్స్‌కు శిక్షణ కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, మే 2:**



పల్‌రెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో నాలుగు మండలాల ట్యూటర్స్, కోఅర్డినేటర్స్‌కు వేసవి కాలం శిక్షణ శిబిరంలో మంగళవారం హాలియాలోని ట్రైం పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక శిక్షకుడు రమేష్‌రెడ్డి గణిత విషయానికి సంబంధించి కొత్త పద్దతులు, మెలుకవులను విద్యార్తులకు ఎలా నేర్పించాలో తెలియజేశారు. కార్యక్రమంలో పౌండేషన్ చీఫ్ శాంతిపాల్‌రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్స్ యాదగిరిరెడ్డి, నర్సింహారెడ్డి, నాలుగు మండలాల కోఅర్డినేటర్స్ రమేష్‌రెడ్డి, రిజ్వాన్‌బాబా, అంజి, శేఖర్, నాలుగు మండలాల ట్యూటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలిపిన సర్పంచ్‌లు

**హాలియా, ప్రభాతవార్త, మే 2:**



అనుముల మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మె 5వ రోజున అనుముల మండల సర్పంచ్‌లు తమ మద్దతును తెలియజేశారు. ఈసందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఔట్ సోర్సింగ్ పంచాయయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఏకైక లక్ష్యంతో విధులను బహిష్కరించి సమ్మెకు దిగారని వారి న్యాయపరమైన డిమాండ్‌లను ప్రభుత్వం గురించి వెంటనే వారందరిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పి.వెంకన్న, రియాజ్, లక్ష్మినారాయణ, గోవర్ధన్, గిరి, రాము, జాన్, శ్రీనివాస్, మధు, సంతోష్, సుహాసిని, సునిత, మల్లీశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# వంటవార్పుతో నిరసన వ్యక్తం చేసిన పంచాయతీ కార్యదర్శులు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండల కేంద్రంలో గత ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె 5వ రోజుకు చేరుకుంది. మంగళవారం సమ్మెలో భాగంగా వంటవార్పుతో నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని, తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సాయిలు, మధు, లాలయ్య, బాలరాజ్, సాయికుమార్, కొండయ్య, ఆంజనేయులు, అల్తాఫ్, వెంకటేష్, మణిప్రసాద్, సోమేష్, గణేష్, సందీప్‌రెడ్డి, చంద్రమౌళి, నాగరాజు, అరుణ్, సుప్రజ, శిరీష, జ్యోతి, రోజా పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

*రాజాపేట, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా రాజాపేట మండలం రఘునాథపరం గ్రామానికి వచ్చిన సందర్భంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు స్థానిక శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్‌ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు పల్లి సంతోష్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో సంతోష్‌గౌడ్ మాట్లాడుతూ .. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అని చెప్పుకునే బీర్ల అయిలయ్య గ్రామానికి వచ్చిన ప్రతి సందర్భంగా మాట్లాడుతూ .. ఎమ్మెల్యేకి 400 ఎకరాల భూమి ఫాం హౌస్ ఉన్నదని, నారాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, ఎక్కడ ఉందో చూపించాలని సవాల్ చేశారు. స్వతహాగా రైతు కుటుంబం నుండి వచ్చిన గొంగిడి మహేందర్‌రెడ్డి అక్కడ వ్యవసాయంతో పాటుగా పాడి పరిశ్రమను నడుపుతున్నారని, అంతేకానీ అక్కడ ఎలాంటి ఫాం హౌస్ కాదుగా ఒక్క ఏసీ రూం కూడా లేదని అన్నారు. కేవలం ఒక సర్పంచ్‌గా మాత్రమే పనిచేసిన బీర్ల అయిలయ్య ప్రస్తుతం రూ.100ల కోట్లు సంపాదిస్తే వంగపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎంపీటీసీగా గుట్ట ఎంపీపీగా రెండు పర్యాయాలు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎంపికైనటువంటి సునీతమహేందర్‌రెడ్డి, దాదాపు 30 సంవత్సరాలుగా వంగపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి పాడి పరిశ్రమ నడుపుకుటే తప్పా అని ప్రశ్నించారు. సర్పంచ్‌గా ఉన్నప్పుడు మారుతీ 800 కారులో



తిరిగిన అయిలయ్య, ఈ రోజుల లక్షలు విలువ చేసే బీఎండబ్ల్యూ కారులో, యాదగిరిగుట్టలో విలాసవంతమైన భవనాన్ని ఏ విధంగా సంపాదించావని, వెనకాల ఉన్న మంత్రం ఏంటో చెబితో నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా ధనికులు అవుతారని ఉద్ఘాటించారు. ఏ అధికారం లేకుండానే వేల కోట్లు సంపాదించిన అయిలయ్యకు అధికారం ఇస్తే సాక్షాత్తు ఆ లక్ష్మీనరసింహాస్వామి కొలువుదీరిన కొండలను సైతం వదిలి పెట్టవని ఈ నియోజకవర్గ ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. బీర్ల అయిలయ్యపై ఇప్పటికే పోలీసు స్టేషన్‌లో పలు కేసులు ఉన్నాయని, ఎమ్మెల్యే మీద ఒక్క కేసైనా ఉందని నిరూపిస్తావా అని సవాళ్ళు విసిరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీన్‌కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు, పార్టీ సీనియర్ నాయకులు కటకం వెంకటేశం, నల్ల అశోక్, గుర్రం సిద్ధరాములు, బోగరాజు, కటకం చిన్న వెంకటేశం, కలకుంట్ల పోచయ్య, బతెం బాలరాజు, పులి శ్రీకాంత్, బత్యం సిద్దిరాములు, కలకుంట్ల కరుణాకర్, కటకం శ్రీనివాస్, బల్ల మురళి, మిట్ట కార్తీక్, పిట్టల వెంకటేష్, గొర్రెంకల సాయి, బొట్ట భాను, పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మెకు ప్రతినిధుల మద్దతు

*రాజాపేట, ప్రభాతవార్త :*

రాజాపేటలో ఐదవ రోజు మంగళవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె శిభిరాన్ని ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, జడ్పీటీసీ చామకూరు గోపాల్‌గౌడ్, జాల సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, రేణిగుంట సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సి రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి కృష్ణ, టీఆర్‌ఎస్ నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, జూకంటి బాలస్వామిలు సందర్శించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పూర్తి మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి నాలుగు సంవత్సరాలు వారు చేసిన కాలాన్ని సర్వీసు కాలంగా




పరిగణించాలని, ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

## ములకలపల్లి వాసుకు నేషనల్ నంద అవార్డు

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సంగ్యా తండాకు చెందిన లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్యా సంతోష్‌నాయక్ 2023న నేషనల్ నంది అవార్డును అందుకున్నారు. హైద్రాబాద్‌లోని చిక్కడపల్లిలో గల త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో సామాజిక సేవలకు పోరాటాలను గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు. తుర్కపల్లి మండలానికి చెందిన వ్యక్తికి అవార్డు రావడం పట్ల పలువురు సంతోష్‌కు అభినందనలు తెలియజేశారు.

## హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఉపేందర్‌గౌడ్

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కర్రె ఉపేందర్‌గౌడ్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ రాజేష్‌కుమార్ తనకు నియామక పత్రాన్ని అందజేశారని, తనకు కల్పించిన ఈ అవకాశాన్ని హ్యూన్ రైట్స్ ప్రతినిధులకు, వరల్డ్ చైర్మన్ నీమ్ సింగ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఉపేందర్ తెలిపారు.



## హనుమాన్ జన్మదినోత్సవ శోభ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్టలోని సింహద్వారం వద్ద విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో యాదగిరిట్టులో ఈ నెల 14వ తేదీన జరుగుతున్నటువంటి హనుమాన్ జన్మదినోత్సవ శోభ యాత్రకు సంబందించినటువంటి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ మండల అధ్యక్షులు బూడిద నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె ప్రవీణ్, బజరంగ్‌దళ్ పట్టణ అధ్యక్షులు హరీష్, బజరంగ్ధల్ మండల అధ్యక్షుడు దుసారి ప్రవీణ్, బండకింది సాయి, సుధగాని శివ, కొన్నే ప్రశాంత్, ప్రవీణ్, చిన్న అరిపిరాల ఉపేందర్, స్వర్గం నరేష్, శ్యాం, వినయ్, పాల్గొన్నారు.

## అమ్మవార్ల ఆశీర్వాదం ప్రతీ ఒక్కరికీ ఉండాలి -రేగట్టె,ఎంపిపి

*నార్కట్‌పల్లి, మే 2 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి గ్రామంలో ఒకే చోట ముగ్గురు అమ్మవార్లు కొలువై ఉండి అన్ని విధాలుగా భక్తులకు, గ్రామానికి కూడా రక్ష కల్పిస్తున్న రేణుకా ఎల్లమ్మ, దుర్గా దేవి, వాసవీ మాతల యొక్క అనుగ్రహం మండల ప్రజలందరికీ ఉండాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె నరేందర్ రెడ్డి, నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి శివారులోని చింతల్‌లో గల అమ్మల కోవెల దేవాలయ 6వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిష్ఠగా పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, సర్పంచ్‌లు దూదిమెట్ల స్రవంతి వెంకన్న, కొత్త నర్సింహ్మా, అలుగుబెల్లి సత్తిరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

*నార్కట్‌పల్లి, మే 2 ప్రభాతవార్త*

మండలంలోని బెండల్ పహాడ్ గ్రామానికి చెందిన తీగల అనుష్ రెడ్డికి అత్యవసర చికిత్స నిమిత్తం మంజూరైన రూ.1.50 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి ఒల్‌ఓసి చెక్కును మంగళవారం నకిరేకల్ శాసన సభ్యులు



చిరుమిర్త లింగయ్య ఆయన క్యాంపు కార్యాలయంలో వారి కుటంబ సభ్యులకు అంజేశారు. ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన వెల్వర్తి గ్రామస్తులు

*వలిగొండ, ప్రభాతవార్త :*



మండలంలోని వెల్వర్తి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు మంగళవారం స్థానిక శాసనభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరడంతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసల అన్నామేరి శౌరి కల్కుర్తి రాములు, నానమాల ఉప్పలయ్య, బూడిర పాపయ్య, గట్టు పాపయ్య, కుచిమల్ల సుధాకర్, నాగేష్, ఉక్కుర్తి స్వామి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులపై వినూత్న నిరసన

*వలిగొండ, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జూనియర్ అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. గత 5 రోజులుగా సమ్మె చేపట్టిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, మంగళవారం బతుకమ్మలు ఏర్పాటు చేసి వినూత్న నిరసన తెలిపామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శివ, స్వరూప, సురేష్, నవనీత, స్నేహలత, రమేష్, సైదులు, చంద్రమౌళి, కవిత, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయ భద్రత సిబ్బంది పెంపు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయ భద్రత నిమిత్తం నూతనంగా 34 మంది సిబ్బందిని నియమించగా మంగళవారం మరో 19 మంది ఎస్పీఎఫ్ సిబ్బందిని యాదాద్రి దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సమక్షంలో విధుల్లోకి తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా ఒక ఇన్స్‌పెక్టర్ ,ముగ్గురు ఏఎస్సైలు, నలుగురు హెడ్‌కానిస్టేబుల్‌లు,11 మంది కానిస్టేబుల్‌లు విధుల్లోకి చేరారు.

# ఘనంగా అమ్మలకోవెల 6వ వార్షికోత్సవ వేడుకలు

నార్కట్‌పల్లి, మే 2 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి పట్టణ పరిధిలో జాతీయ రహదారిపై చింతల్ వద్ద ఉన్న దుర్గ హోటల్ ఆవరణలో అమ్మలకోవెల దేవాలయంను ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ రుక్మిణీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి రేణుకా ఎల్లమ్మ, దుర్గాదేవి మరియు వాసవీ మాతల దేవాలయాలను నిర్మించి నిత్యం అభిషేకాది పూజా కార్యక్రమాలతో శక్తి కేంద్రంగా భాసిల్లుతున్న ఆలయ 6వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు మంగళవారం శాస్త్రోక్తంగా ఘనంగా అర్చకులు సుమన్ శర్మ , సత్యచక్రశర్మ ,తేజ శర్మ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.భువనేశ్వర్ పీఠాధిపతులు సత్యానంద స్వామీజి సమక్షంలో వేదమంత్రోచ్ఛరణల నడుమ తెల్లవారుఝామునుండే అమ్మవార్లకు నిత్యకైకర్యాల అనంతరం సుప్రభాత సేవ, అభిషేకముల అనంతరం ప్రత్యేక అలంకరణలతో అమ్మవార్లను తీర్చిదిద్దారు.అనంతరం శాంతి కళ్యాణం, రాజశ్యామల హోమాలను నిర్వహించారు.పుర్ణాహుతి అనంతరం ఆలయ చైర్మన్ దంపతులు భక్తులకు తీర్థ ప్రసాదములు మరియు అన్నప్రసాద వినియోగము ఏర్పాటు చేశారు.కార్యక్రమాలలో చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధానార్చకులు పోతులపాటి



రామలింగేశ్వర శర్మ, మురళీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.మండల, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ,గ్రామస్తులు సత్యనారాయణ, వెంకన్న, పాల్వాయి భాస్కర్‌రావు, ప్రసాద్, బొకెట్టి శ్రీనివాస్,బండారు రాంబాబు, బండారు శ్రీనివాస్, పల్లెర్ల వీరేశం, కొండూరు ప్రేమయ్య, ఒరుగంటి వెంకటేశ్వర్లు, కందగట్ల శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్,తిరుమల్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అమ్మలకోవెలలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, మే 2 ప్రభాతవార్త



జాతీయ రహదారిపై నార్కట్‌పల్లి శివారులో భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తున్న అమ్మలకోవెల దేవాలయ 6వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం అమ్మలకోవెల దేవాలయంలో చైర్మన్ దేవరశెట్టి నారాయణ రుక్మిణిల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ పూజాకార్యక్రమాలలో జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజాకార్యక్రమాలలో పాల్గొన్న వారిలో ప్రజాపురం రామకృష్ణ, ఐతరాజు వెంకన్న, బండారు రాంబాబు, కందగట్ల శ్రీనివాసులు, పల్లెర్ల వీరేశం, బోడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలి

శాలిగౌరారం 02 ప్రభాతవార్త



కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మెన్ ఎర్ర శంభులింగారెడ్డి అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు విభాగాలకు చెందిన కార్మికులైన కర్నాటి వెంకటేశ్వర్లు, డెంకల లక్ష్మయ్య, యేషబోయిన వెంకన్న, బొడ్డు నగేష్, చిత్తలూరి శ్రీనివాస్, బోడ నర్సింహా, యడ్ల నవీన్‌లను లయన్స్ క్లబ్ జోనల్ చైర్మెన్ ఎర్ర శంభులింగారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి కార్మికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి వెంకటచారి,ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఆశోకచారి, వెంకట్రామశర్మ, శేఖర్‌బాబు, శ్రీనివాస్, రాంమూర్తి, శ్రీనివాస్, సత్యనారాయణ, భిక్షం, భీష్మచారి, రమేష్ పాల్గొన్నారు. అనంతరం గురజాల మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకోని కేక్ కట్ చేశారు.

## చదువుతో పాటు విద్యార్థులు ఇతర రంగాల్లో రాణించాలి

తుంగతుర్తి 02 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో శ్రీ విద్యా భారతి హైస్కూల్‌లో డ్యాన్స్ మాస్టర్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుద్ర డాన్స్ అకాడమిని ప్రారంభించి మాట్లాడారు. ఒక్కో విద్యార్థికి ఒక్కొక్క రంగంలో నైపుణ్యం ఉంటుందని అందులో ముఖ్యంగా డ్రాయింగ్, డ్యాన్స్ క్రీడలు కరాటేతో పాటు ఇతర రంగాల్లో ఉత్సుకత ఉంటుందన్నారు. ఈ వేసవి సెలవులలో విద్యార్థులు డాన్స్ నేర్చుకోని వేసవి సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో డాన్స్ సమ్మర్ క్యాంపులతో పిల్లలు వేసవిలో బయట తిరగకుండా క్రమ శిక్షణతో ఉంటారన్నారు. డ్యాన్స్‌తో శారీరక శ్రమతో ఆరోగ్యం దృఢత్వం కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, పరమేష్, శ్రీనివాస్, నజీర్, చారి, సూరయ్య, విద్యాభారతి ప్రదానోపాధ్యాయులు మల్లయ్య, రమేష్, యశ్వంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ

నార్కట్‌పల్లి, మే 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూం ఇండ్ల పధకంలో భాగంగా నార్కట్పల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కాలనీలో ఇండ్ల పంపిణీ మరియు సామూహిక గృహప్రవేశ కార్యక్రమాన్ని బుధవారం జడ్పీ చైర్మ్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యల చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా , మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్న నేపధ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఫణిగిరి సిఎస్ఐ చర్చిలో సిబిసి కార్యక్రమం

నాగారం 02 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలోని బిషప్ ప్రభుదాస్ మెమోరియల్ కమ్యూనిటీ చర్చిలో మంగళవారం సిబిసి కార్యక్రమం స్థానిక సంఘ కాపరి రత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పది రోజుల పాటు జరిగే చిల్డ్రన్స్ బైబిల్ క్లబ్‌లో ఆటలు పాటలు మరియు క్రమశిక్షణతో తరగతులు నేర్పిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధమానుకోట ఇవాంజలిస్ట్ వినీల్ జాయ్, గ్రూప్ సెక్రటరీ కడారు సోమయ్య, పాస్టరేట్ సెక్రటరీ జక్కుల రాజు, ట్రెజరర్ ముదిగొండ లాజర్, సంఘ పెద్ద కర్నె మాణిక్యం, కిరణ్, సండే స్కూల్ టీచర్స్ సంగెం యాదమ్మ, దామెర పరిమళ, శ్రీలత, అఖిల, కృప మరియు అస్మిత, కవిత, సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పాటి లక్ష్మినరసింహారెడ్డికి నివాళులర్పించిన పలువురు నాయకులు

నాగారం 02 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాటి లక్ష్మినర్సింహారెడ్డి(85) అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం పలువురు నాయకులు ఆయన కుటుంబాన్ని సందర్శించి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల చైర్మెన్ మందుల సామేలు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు, తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి గుడిపాటి నర్సయ్య, తిరుమలగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపిటిసి-2 పరుశరాములు, కృష్ణమూర్తి, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ యానాల ఇంద్రసేనారెడ్డి, సోమయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషితో ఎదగాలి

నార్కట్‌పల్లి, మే 2 ప్రభాతవార్త

యువత స్వయం కృషితో ఎదగాలని, వారికి సబ్సిడీ రుణాలతో పాటు మరే ఇతర సహాయసహకారాలు కావాలన్నా రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేక్స్ అండ్ బేకరీ, ఫాస్ట్ ఫుడ్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో షాపు నిర్వాహకులు,స్థానికులు బొక్కభూపాల్ రెడ్డి, పట్టణ శాఖ దోసపాటి విష్ణుమూర్తి, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, పట్టణ అధ్యక్షుడు నడింపల్లి శ్రవణ్, రాగిరి శివశంకర్ , శాంతి రెడ్డి, బొబ్బలి దేవేందర్, జాని, శాపల్లి సర్పంచ్ ఉపేందర్, బొబ్బలి మల్లేష్, జాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో అన్నదానం



నార్కట్‌పల్లి, మే 2 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన దళిత నాయకుడు బోడ అంజయ్య జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా యువజన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అక్షర అనాధ మానసిక వికలాంగుల ఆశ్రమం మరియు అనాధ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసానిచ్చే మంచి మనసున్న ప్రజానాయకుడు నిరుపేదల ఆశాజ్యోతి అంజయ్య అని ఆయన అన్నారు.కార్యక్రమంలో పి.శ్రీనివాస్, బి.మహేశ్, ఉపేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులకు పోరాటానికి సంఘీభావం

నార్కట్‌పల్లి, మే 2 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను క్రమబద్దీకరించాలంటూ చేస్తున్న నిరసన దీక్షకు స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు మరియు మండల సర్పంచ్‌లు.తమ ఉద్యోగాలకోసం వారు చేస్తున్న పోరాటాలకు తాము అండగా ఉంటామని అన్నారు.కార్యదర్శులందరికీ భోజనాలను ఏర్పాటు చేయగా కార్యదర్శుల సంఘం సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఔరవాణి సర్పంచ్ మాదగోని అండాలు నరసింహ, చౌడంపల్లి దుబ్బ మధు, చిన్ననారాయణపురం కొత్త నర్సింహ్మ, దాసరిగూడెం ఉప్పుల అనంతలక్ష్మీ రాంరెడ్డి, శేరుబాయిగూడెం ఇందిరా సత్తిరెడ్డి, కాలం సుభాష్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరుడు షణ్ముఖ రెడ్డిహాజరయి కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు.

# గొల్లబోయిన అక్కులుకు అంబేద్కర్ పురస్కారం

అర్వపల్లి 02 ప్రభాతవార్త

ఇటీవల 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞత సభను దిశా గ్రామీణ సేవా సంస్థ చైర్మెన్ డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్, సీనియర్ జర్నలిస్టు బండారు రాజు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి ఎన్.బాలచారి మాట్లాడుతూ ప్రపంచ మేధావి సమతా మూర్తి బాబా సాహెబ్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దిశా ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సామాజిక ఆర్థిక రాజకీయ విద్య రంగాలలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు సంస్థ కృషి చేస్తుందని ఆయన అభినందించారు. ఆశా వర్కర్ నుంచి మొదలుకొని ప్రొఫెసర్లు, సైంటిస్టులు, రీసెర్చ్ స్కాలర్స్,జర్నలిస్టులు, డాక్టర్లను సన్మానించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందించిన పలువురికి అంబేద్కర్ స్ఫూర్తి పురస్కారాలను అందజేశారు. సూర్యాపేట జిల్లాలో కొన్ని



ఏళ్లుగా సామాజిక రంగంలో సేవలందిస్తున్న విశ్రాంతి టీచర్ అక్కులుకు శాలువా కప్పి అంబేద్కర్ స్ఫూర్తి పురస్కారం-2023 అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, ప్రొఫెసర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

తుంగతుర్తి 02 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ నిర్వాహకులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా మొలకెత్తుతున్న ధాన్యాన్ని వేగంగా చేయాలని సూచించారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా కాంటాలు త్వరగా జరిగేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ పెంటయ్య, ఏపిఎం నర్సయ్య, సిసిలు ఇద్దయ్య, యాదగిరి, నిర్వాహకులు నర్మద, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జనావాసాల మధ్య ఉన్న గోవధశాలను తరలించండి

### - మున్సిపల్ కమీషనర్‌కు బిజెపి నాయకుల వినతి

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డు అంబేద్కర్ నగర్‌లోని జనావాసాల మధ్య గోవధశాల ఉండటంతో ఈ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడి నుండి గోవధ శాలను వెంటనే మరోచోటికి తరలించాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు మంగళవారం మున్సిపల్ కమీషనర్ శారదకు వినతి పత్రం అందించారు. జనావాసాల మధ్యన గోవధశాల ఉండటంతో వాటి వ్యర్థాలు అక్కడే పడేయటంతో కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయని వీటిమూలంగా దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగిపోతుందన్నారు. వీటి మూలంగా ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఇప్పటికైన అధికారులు స్పందించి జనావాసాల మధ్యన ఉన్న గోవధశాలను వెంటనే మరోచోటికి తరలించాలని వారు వినతిపత్రం అందించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి నాయకులు అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, ఎడ్ల సదాశివ్, బోయిని నారాయణ, సబ్బని సంతోష్, పోతరవేన క్రాంతికుమార్, బూడిద తిరుపతి, దాసరి శ్రావణ్, కాసర్ల సూర్య, పార్వతి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

అకాల వర్షంతో తడిసిపోయి రంగు మారిన వరిధాన్యాన్ని ప్రభుత్వం ఏలాంటి షరతులు లేకుండా రైతులవద్ద నుండి కొనుగోలు చేయాలని తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గం ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి గ్రామాల్లోని వరిధాన్యకొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని కొనుగోలు చేయటంలో ప్రభుత్వం ఉత్సాహం చూపటం లేదని ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు, మంత్రులకు నూతన సచివాయంపైన ఉన్న శ్రద్ధ రైతులపైన లేకుండా పోయిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యానికి ఏలాంటి ఆంక్షలు పెట్టకుండా వెంటనే రైతులకు మద్దతుధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరిపార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండె రాజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మేదరవేన ఓదెలు, యువత నాయకుడు బడుగు మహేశ్, మహిళా నాయకురాలు మెండె లక్ష్మి, శ్రీనివాస్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో ఈ నెల 7న తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ భరోసా భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ మండలా ధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్‌జీ కుమారీమాయవతి వస్తున్నారని, తెలంగాణ బహుజన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఇంచార్జీ తెడ్డు శేఖర్, ఉపాధ్యక్షులు శనిగారపు ప్రశాంత్, రాజేష్, అరవింద్, నీలకంఠం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

అర్వపల్లి 02 ప్రభాతవార్త

అంధత్వ నివారణే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అడివెంల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని



ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మా వెంకటయ్య, డాక్టర్ మణిరత్నం, చరణ్‌నాయక్, ఆప్తో మెట్రీషియన్ వేణు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకొని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన

నూతనకల్ 02 ప్రభాతవార్త



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తయిన నాలుగు సంవత్సరాల ప్రొబెషనరి కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని ఓపిఎస్‌లను జెపిఎస్‌లుగా కన్వర్టు చేయాలని విధి నిర్వహణలో మరణించిన జెపిఎస్, ఓపిఎస్ కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గంగరాజు, ఉమేష్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, మధుసుదన్‌రెడ్డి, శ్రీనాథ్, వినోద, శృతి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకై తపన...తాపి పట్టిన వెంకటరెడ్డి

నాగారం 02 ప్రభాతవార్త



సమాజ సేవ చేయాలనే తపనతో నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త పసుపులేటి వెంకటరెడ్డి స్వయంగా తాపీ పట్టి రోడ్డు ప్రక్కనే ఉన్న బోరింగ్ ప్లాట్ ఫామ్ దెబ్బతిని ఉండడంతో మంగళవారం మరమ్మత్తులు చేశారు. సమాజ సేవ చేయడంలో అసలైన ఆనందం దొరుకుతుందని అన్నారు. ప్రజలకు మంచినీరు అందించే బోరింగ్ ప్లాట్ ఫామ్ మరమ్మత్తు చేయడం తన వంతు బాధ్యత అని అన్నారు.

## ఆర్థికసాయం అందజేత

నూతనకల్ 02 ప్రభాతవార్త

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన బొద్దు గురువమ్మ, ఆలేటి భిక్షం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్



ఆదేశాను సారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5000, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్ 25 కేజీల బియ్యంను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అశోక్‌రెడ్డి, శ్రీహరి, వెంకన్న, మల్లయ్య, గాలయ్య, నాగిరెడ్డి, సింహాద్రి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రఘునాథపురాన్ని మండలంగా ఏర్పాటు చేస్తాం

### -నూలుపై నాలుగు శాతం పన్నును వెంటనే తొలగిస్తాం
### -రఘునాథపురంలో కార్నర్ మీటింగ్‌లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హామీ





రాజాపేట, ప్రభాతవార్త :
రఘునాథపురం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి 20 సంవత్సరాలుగా గ్రామ ప్రజలు పోరాటం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రఘునాథపురం గ్రామాన్ని మండల కేంద్రం చేస్తామని మాట ఇచ్చి తప్పిందని, సీఎల్పీ లీడర్‌గా మాట ఇస్తున్నానంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రఘునాథపురంలో పాటు 12 గ్రామాలను కలిపి మండల కేంద్రంగా ప్రకటన చేస్తామని సీఎల్పీ నేత విక్రమార్క హామీ ఇచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో సోమవారం రాత్రి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 46వ రోజు పాదయాత్ర సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులకు రాయితీలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూలుపై జీఎస్టీ 18 శాతం, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు శాతం పన్నులను వేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని చేనేత కార్మికులు ఆవేదన చెందుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నాలుగు శాతం పన్నును పూర్తిగా తొలగిస్తామన్నారు. చేనేత వస్త్రాలు విక్రయించడానికి ప్రభుత్వం తరుపున రాయితీలు ఇవ్వడంతో పాటు ప్రోత్సాహం కలిగిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి చేనేత వృత్తికి విడదీయని బంధం ఉందన్నారు. చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపే విదంగా కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం లేక నోటిఫికేషన్ వేసి ప్రశ్నాపత్రాలు లీకేజీ చేసి 30లక్షల మంది నిరుద్యోగులను మానసిక వేదనకు గురి చేసిన కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి నిరుద్యోగ యువకులు సమాయత్తమవుతున్నారని స్పష్టం చేశారు. ఉచిత కరెంటు ఇచ్చిన చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు అందిస్తామని, బీసీ సబ్ ప్లాన్ చట్టం తీసుకువచ్చి బడ్జెట్‌లో సగం నిధులు బీసీలకే ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను పారదర్శకంగా భర్తీ చేస్తామని, ఉద్యోగాలు భర్తీ చేసేంతవరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గం ప్రజల చిరకాల వాంఛ గంధమల్ల రిజర్వాయర్‌ను పూర్తి చేసి దేవాదుల ద్వారా గోదావరి నీళ్ళను ఆలేరు నియోజకవర్గంలో పారించి రైతుల కాళ్ళను కడుగుతామని హామీ ఇచ్చారు. రానున్న ఇందిరమ్మ రాజ్యంతో మన సమస్యలన్నింటిని పరిష్కరించుకుందామని భట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ములుగు ఎమ్మెల్యే సీతక్క, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్యే కదుదుల నాగేష్, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదకుమార్, ఎస్సీ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేమిల మహేందర్‌గౌడ్, రఘునాథపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుగు బింగి రమేష్, యాదగిరి గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు ఎంపీపీ అశోక్, కొన్నే రామచంద్రయ్య, చల్లురు చిన్నపోచయ్య, బుచ్చని మల్లేశం, గొరైంకల సంజీవ, గొరైంకల శంకరయ్య, గొరైనుకల అంజయ్య, బీదని వెంకటేశం, బీదని నరేందర్, కొమ్మగాని శాంతయ్య, రాసురి శతయ్య, మైల మల్లేశం, తమ్మడి నర్సింహులు, రచ్చమధుసూదన్, కొకట్ల యాదగిరి, చెన్నా నర్సింహులు, బింగి గణేష్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్ల యదేశ్, ఇంజ నరేష్, కటకం గణేష్, బల్ల శేషాద్రి, బల్ల మహేష్, కలకుంట్ల రాజు, గంగ శివ, సంధిలరాజు, గోళి కిరణ్, చల్లురు భాను, చల్లుర బన్ని, కటకం శివ, కంటకం ప్రశాంత్, ఉమ్మడిగిరి తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాజాపేట మండలంలో పాదయాత్రకు కాంగ్రెస్, శ్రేణులు, అభిమానులు, ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ప్రతినిధులు, ఆలేరు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య నాయకత్వంలో ఘనస్వాగతం పలికారు. డప్పు చప్పులు బాణా సంచాలు కాలుస్తూ నృత్యాలు చేస్తూ బట్టికి రాజుపేట మండల పక్షాన సుస్వాగతం పలికారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### - రూ.81 లక్షల వ్యయంతో పాఠశాలల అభివృద్ధి పనులు



హుజూర్‌నగర్‌టౌన్ మే 2 ప్రభాతవార్త
పట్టణకేంద్రంలోని 15వ వార్డు ముత్యాలమ్మనగర్‌లో మండలపరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో మనబస్తీ- మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.81 లక్షల వ్యయంతో ఉన్నతపాఠశాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అన్నివర్గాల అభ్యున్నతే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, మన బస్తీ- మనబడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. పేదలకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత ్వం అందజేస్తున్న రైతుబంధు, రైతుబీమా, 24గంటల విద్యుత్‌పథకాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించాలని కోరారు. గ్రామాల్లో నిరి ్మస్తున్న వైకుంఠదామాలు, పల్లె ప్రకృతివనాలు, సిసి రోడ్ల నిరా ్మణం, చెత్త సేకరణకోసం ట్రాక్టర్లను ప్రభుత ్వం అందజేస్తుందని చైతన్యపరచాలని కోరారు. పేదింటి ఆడబిడ్డల కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1 లక్ష 116లు ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆస్ప త్రుల్లోప్రసవాలు పెంచేందుకు కెసిఆర్ కిట్స్ అందజేస్తుందన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద ్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిసు ్తందన్నారు.సిఎం కెసిఆర్ వచ్చాక ఆసరాపెన్షన్లు, ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, యరగాని గురవయ్యగౌడ్, శంభయ్య, త్రివేణి, గాయత్రి, భాస్కర్, కెఎల్.ఎన్.రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై బహిరంగంగా చర్చలకు సిద్ధం

ఆలేరు, మే 2, ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో బాగంగా మాజీ ఎమ్మెల్యే కూడుదల నగేష్, ఆలేరు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి బీర్ల ఐలయ్య, కార్నర్ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే సునీత చేసిన అబివృద్ధి పనులపై చర్చలకు సిద్దమని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మండల పార్టీ అద్యక్షులు గంగుల శ్రీనివాస్‌యాదవ్, సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక రహదారి బాంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులపై బహిరంగంగా చర్యలకు సిద్దమని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్ బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, కౌన్సిలర్ బేతి రాములు, రాయపురం నర్సింహులు, ఆర్టిఏ నెంబర్ పంతం కృష్ణ, గుండ్ల గూడెం సర్పంచ్ ఎసీరెడ్డి మహేందర్‌రెడ్డి, మొరిగాడి వెంకటేశ్, జెల్లీ నర్సింహులు, మోర్చాల రమణరెడ్డి, చింతకింది మురళి, దాసి సంతోష్, కుండే సంపత్, పత్తి వెంకటేష్, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, మామిడాల బాను, పట్టణ మహిళా అద్యక్షులు సీస మహేశ్వరి, మండల అద్యక్షులు కసగల్ల అనసూయ, కరుణాకర్‌రెడ్డి, కోటగిరి ఆంజనేయులు, తునికి గణేష్, జూకంటి ఉప్పలయ్య, ఎండి ఫయాజ్, శరత్, సంతోష్, దయ్యాల సంపత్, ఎస్‌కె మహమూద్, ఎండి జమాల్, తునికి గణేష్, సీసా రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను సన్మానించిన రఘునాథపురం పద్మశాలీలు



రాజాపేట, ప్రభాతవార్త :
రాష్ట్రంలోని చేనేత పవర్లూమ్ కార్మికులకు ప్రవేశపెట్టిన రూ.5లక్షల ఇన్సూరెన్స్ పథకం బాండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని రఘునాథపురం గ్రామ పద్మశాలి సంఘం తరుపున మంగళవారం ఘనంగా సన్మానించారు. నేత కార్మికుల తరుపున చేనేత ఇన్సూరెన్స్ పథకాన్ని 59 సంవత్సరాల వరకు కాకుండా వయస్సుతో నిమిత్తం లేకుండా నేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, రూ.5లక్షలు కాకుండా రూ.15లక్షల వరకు పెంపొందించాలని, రైతులకు రైతుబంధు పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాకారం అందిస్తున్నారో అదేవిధంగా పద్మశాలి నేతలకు నేతబంధు పథకం ప్రవేశపెట్టాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ వెంకటయ్య, బోద్దుల వెంకటేశం, గుర్రం సిద్దిరాములు, బల్ల నరహరి, చెన్న నర్సింగారావు, బల్ల మురళి, ఎలగందుల శ్రీనివాస్, భోగ పాండురంగం, కొంగరిరాజు, పాల్గొన్నారు.